కరీంనగర్ వార్త
శనివారం 24, డిసెంబర్ 2022 | 16 పేజీలు

# రైతన్నలకు, నేతన్నలకు పెద్దపీఠ వేసిన కేసీఆర్

**త్వరలో అపెరల్ పార్క్, వర్కర్ టూ ఓనర్ పథకాలు ప్రారంభం**
**సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలి**
**టెలి కాన్ఫరెన్స్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్**



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** అందరికి జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు...వ్యవసాయానికి, రైతన్నకు, నేతన్నకు పెద్దపీఠ వేసిన కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోతున్నామని.. రైతన్నలు, నేతన్నలు దేశానికి వెన్నెముకలాంటి వారని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు.

2లో...



2 లో..

# నేటి నుంచి డైయింగ్ కార్మికుల సమ్మె

- బతుకమ్మ చీరల తయారీలో 25 శాతం కాటన్ చీరల తయారీకి కేటిఆర్ ఆర్డర్ ఇవ్వాలి
- కాటన్ పరిశ్రమను మంత్రి కేటిఆర్ ఆదుకోవాలి - సైజింగ్ యజమానులు

సిరిసిల్ల, ప్రభాతవార్త : సిరిసిల్ల పట్టణం ఒకప్పుడు కాటన్ పరిశ్రమకు పెట్టింది పేరు. మరో భీమండిగా విరాజిల్లింది. రానురాను కాటన్ పరిశ్రమలు మూతపడే విధంగా ఉంది. కాటన్ పరిశ్రమ అనుబంధంగా సిరిసిల్ల పట్టణంలో గతంలో 20 పైగా సైజింగ్‌లో ఉండేవి. మార్కెట్లో పోటీని తట్టుకోలేక చతికిలపడ్డాయి. అందులో కొన్ని మూతపడగా ఇప్పుడు రన్నింగ్‌లో 12 సైజింగ్‌లో ఉన్నాయి. వీటిలో 100 మంది కార్మికులు పనిచేస్తున్నారు. నెలలో 26 రోజుల పని, రోజు కార్మికులు 8 గంటల డ్యూటీ చొప్పున వారికి వేతనం చెల్లిస్తున్నారు. ఇప్పుడు వారికి చెల్లిస్తున్న వేతనం రూ.7 వేల 950 రూపాయలు కార్మిక కూలి ఒప్పందం ప్రకారం వారికి రూ.1050 పెంచాల్సి ఉంది. సైజింగ్ యజమానులు మరియు కార్మికులు వేతన కూలి ఒప్పందం ప్రకారం పెంచాల్సిన కూలీ కోసం చర్చలు జరిగాయి.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న సర్కార్



2వ పేజీలో...

**రాష్ట్రంలో 7800 క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశాం**
**90 నియోజకవర్గాల్లో ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్నాం**
**కామన్ వెల్త్ గేమ్స్‌లో తెలంగాణకు 2వ స్థానం**
**మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థాయి క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర క్రీడల, యువజన సర్వీస్, ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# బిజెపి అభ్యర్థులను సెస్ ఎన్నికల్లో గెలిపించండి

**ఓటు వేసే ముందే ఆలోచించి నిర్ణయం తీసుకోండి**
**బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్ కుమార్**



కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త: సిరిసిల్ల సహకార విద్యుత్ సంఘం (సెస్)ఎన్నికల్లో బిజెపి తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర చీఫ్, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.సెస్ ఎన్నికల్లో భాగంగా బండి సంజయ్ కుమార్ శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ..

2వ పేజీలో...



# అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మానేరు రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయాలి

- క్రీడల్లో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి
- గుడుంబా విక్రయదారులపై పీడి యాక్ట్ కేసులు నమోదు చేయాలి
- మినీ నీర కేఫ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలి
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** మానేరు రివర్ ఫ్రంట్‌కు,అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా గుర్తింపు లభించేలా నిర్మాణ పనులను చేపట్టాలని రాష్ట్ర ఎక్సైజ్,క్రీడల,యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం కరీంనగర్‌లో రాష్ట్ర బీసీ పౌరసరఫరాల శాఖ మంత్రితో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించి,కలెక్టరేట్ సమావేశ మందిరంలో మానేర్ రివర్ ఫ్రంట్,ఇరిగేషన్,క్రీడ శాఖ,ఎక్సైజ్ శాఖల అధికారులు,గుత్తేదారులతో ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర,సాంస్కృతికతను ప్రతిబింబించే చారిత్రక కట్టడాలను పునరుద్ధరించి,ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన నిర్మాణాల స్థాయిలో మానేర్ రివర్ ఫ్రంట్‌కు గుర్తింపు లభించేలా నిర్మించాలని తెలిపారు.తెలంగాణ అభివృద్ధిలో బాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తరువాత,అంతటి ప్రాచుర్యం లభించేది ఒక్క పర్యటక శాఖకు మాత్రమే అని అన్నారు.ఈ రెండు శాఖలు సమన్వయంతో పనిచేసి మానేరుకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకురావాలని తెలిపారు.ప్రపంచంలో పర్యటక ప్రాంతాలనగానే కొన్ని ప్రాంతాలు మాత్రమే ప్రాచుర్యం పొందాయని,కాని తెలంగాణలో మాత్రం పర్యటక ప్రాంతమనగానే అనేక ప్రాంతాలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు.మానేర్ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి పరిచి బోటింగ్ అకాడమి,హాస్టల్ ఏర్పాటు చేసే దిశగా వెళ్లాలన్నారు.మానేర్ రివర్ ఫ్రంట్ పనుల ప్రగతిని అధికారులు కెమరాల ద్వారా పర్యవేక్షిస్తూ, ప్రతి వారం వీడియో రూపంలో పంపించాలని అధికారులకు ఆదేశించారు.పనుల్లో అలసత్వం వహించిన అధికారులు,గుత్తేదారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.మానేర్ రివర్ ఫ్రంట్ జీరో మెయింటనేన్స్ ఉండేలా చూడడంతో పాటు,డిజిటల్,లేజర్ లైటింగ్ ప్రాదాన్యం ఇవ్వాలన్నారు.అవసరం అయితే అదనపు నిధులను సమకూర్చడంలో కృషిచేస్తానని,మానేరులో డ్రైయిన్,స్టోర్ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.వరదతాకిడిని సైతం తట్టుకునేలా నిర్మాణాన్ని చేపట్టాలని,ఏవైన సమస్యలు ఉన్నట్లయితే ఉన్నతాధికారుల,ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించేలా పిల్లలను తీర్చిదిద్దాలన్నారు.వారికి పౌష్టికాహారాన్ని అందించాలని,క్రీడా వసతి






గృహీలలో బాలురు,బాలికలకు ప్రత్యేక వసతి,వాష్ రూంలు ఉండేలా చూడాలని తెలిపారు.నిత్యం వారికి ఇస్తున్న భోజనాన్ని కలెక్టర్,అసిస్టెంట్ కలెక్టర్,ఇతర అధికారులు,తరచు తనిఖీలను నిర్వహించి వారితో భోజనం చేయాలని తెలిపారు.ప్రస్తుతం ఉన్నవి కాకుండా కొత్తగా ఇండోర్ మిని స్టేడియంలో నిర్మాణాలు చేపట్టాడానికి అణువైన స్థలాలను గుర్తించి నివేదికను పంపించినట్లయితే,వాటి నిర్మాణాలకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.క్రీడల్లో పిల్లలకు మరింత స్పూర్తిని కల్పించేలా అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన వారితో ఆటల పోటీలను నిర్వహించడం,వారితో ఇంటరాక్ట్ అయ్యేలా చూడడం ద్వారా ఆటలపై పోటిప్రతిమను పెంచిన వారవుతారని పేర్కొన్నారు.జిల్లాలో 100శాతం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా వాటిని అభివృద్ధి పరిచాలన్నారు.కరీంనరగ్ జిల్లాలో బైపాస్‌లో ఉన్న లిక్కర్ గోదాంను అనువైన మరో భవనంలోకి మార్చాలని,అవసరమైతే అద్దే భవనాన్ని తీసుకునేలా చూడాలని తెలిపారు.రానున్న రోజుల్లో శీతల పానియాల నుండి ప్రజల దృష్టిని మల్లించి ప్రకృతి,సిద్ధంగా లభించే ఆరోగ్యకరమైన ఈత,నీరా బండ్‌లను ఏర్పాటు చేయాలన్నారు.ప్రకృతిసిద్దమైన మొక్కల నుండి సహజ సిద్దంగా లభించే కల్లు,నీరాలతో ఆరోగ్యానికి ఎటువంటి హానిగలదనే సద్దుదేశ్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి,రాష్ట్రంలో తాటి,ఈత మొక్కల వనాల ఏర్పాటుకు కృషిచేశారని పేర్కొన్నారు .ఇప్పటికే నీరా ఎగుమతులు జరుగుతున్నాయని, సిరిసిల్ల,కరీంనగర్ జిల్లాలలో మినీ నీరా కేఫ్‌లకు ప్రారంభించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని మంత్రి ఆదేశించారు.ఉమ్మడి జిల్లాలో తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా డాలర్ ట్రీ తాటి మొక్కలను నాటాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం గుడుంబా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గుడుంబాను పూర్తిగా నిర్మూలించాలని తెలిపారు.గుడుంబా రహిత కరీంనగర్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అబ్కారీ శాఖ అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.గుడుంబా అమ్మే వారిపై పీడీ ఆక్ట్ కేసులను నమోదు చేయాలని,అక్రమరవాణపై వారి కదలికలను క్షేత్రస్థాయిలో గమనించి పూర్తిగా గుడుంబాను నిషేదించాలని అన్నారు.నకిలీ మద్యం సరఫరాపై నిరంతరం ఎక్సైజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్,అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్,శిక్షణ కలెక్టర్ లెనిన్,మేయర్ సునీల్ రావు,మున్సిపాల్ కమిషనర్ సేవా ఇస్లావత్,కొత్తపల్లి మున్సిపాల్ చైర్మన్ రుద్రరాజు, ఇరిగేషన్ అధికారులు,టూరిజం ఉన్నతాధికారులు వెంకటేశ్వర్లు, రాజేశ్వర్ రావు,డిడి స్పోర్ట్స్ అధికారులు ధనలక్ష్మి, సుజాత,హరికృష్ణ,జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి రాజావీరు,కార్పొరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి డైయింగ్ కార్మికుల సమ్మె

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్‌లో జిల్లా కార్మికశాఖ అధికారి ఆధ్వర్యంలో రెండుసార్లు జరిగాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మికశాఖ అధికారి ఆధ్వర్యంలో కూడా రెండు దఫాలుగా చర్చలు జరిగిన సఫలం కాలేదు. యజమానులు మార్కెట్‌లో లేదు కాబట్టి అంతా ఇచ్చుకోలేము రూ.500 పెంచుతామని అన్నారు. దీంతో సైజింగ్ కార్మికులు నేటి నుండి సమ్మెబాట పట్టనున్నారు. అంతంత మాత్రంగా ఉన్న కాటన్ పరిశ్రమ అనుబంధంగా సైజింగ్‌లు మూతపడే దిశగా ప్రయాణం వారిది సాగుతుంది. బతుకమ్మ చీరల కంటే ముందు సైజింగ్ యజమానులు 60 నుండి 70 సెట్లు నడిచేవని యజమానులు చెబుతున్నారు. ఇప్పుడు 10 సెట్లు కూడా నడుస్తూ లేవని చెప్పారు. నెలలో 10 రోజులే సైజింగ్‌లు నడుస్తునాయి అని తెలిపారు. గతంలో కాటన్ కేస మీట్ తయారు చేసేవారు ఇప్పుడు బతుకమ్మ చీరలు రావడంతో కూలి ఎక్కువ వస్తుందని బతుకమ్మ చీరలు నేస్తున్నారని సైజింగ్ యజమానులు అంటున్నారు. కాటన్ పరిశ్రమలో ఉన్న కార్మికుల కూలీ రైట్లు పెరగడంతో కాటన్ కేస్ మీట్ ధర పెరిగింది. దాంతో మార్కెట్లో ధర గిట్టుబాటు కాక మార్కెట్‌లో పోటీ తట్టుకోలేకపోతున్నామన్నారు. ఇలాంటి కాటనే పాప్లీన్‌ను తక్కువ ధర మార్కెట్లో దొరకడంతో మార్కెట్లో అవే నడుస్తున్నాయన్నారు. కాటన్ పరిశ్రమను మంత్రి కేటిఆర్ ఆదుకోవాలని సైజింగ్ యజమానులు అంటున్నారు. బతుకమ్మ చీరలుపాలిస్టర్‌తో వారికి ఇచ్చే ఆర్డర్‌లో మంత్రి కేటిఆర్ అందులో మాకు 25 శాతం కాటన్ చీరల తయారీకి ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల కాటన్ పరిశ్రమలను కాపాడాలంటున్నారు. కాటన్ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలని అనుకుంటే రైల్వేకు, హాస్పిటల్స్‌కు, బ్యాండేజ్ బట్ట, చేతి బట్ట సంచులు ఇలా అన్ని రంగాలకు సంబంధించిన వస్త్రాల తయారీకి ఆర్డర్లను కాటన్ పరిశ్రమను ఇస్తే సిరిసిల్లలో ఉన్న కాటన్ పరిశ్రమకు పూర్వవైభవం వస్తుంది. దీంతో సైజింగ్ యజమానులు కార్మికులు కోరినంత జీతాలు ఇచ్చే అవకాశం ఉంది. వీటికి సంబంధించిన వస్త్రాలు వేరే రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి దిగుమతి అవుతున్నాయి. సిరిసిల్లలో వీటి తయారీకి మంత్రి కేటిఆర్ చొరవ చూపి కార్మికుల యజమానుల గోడు విని వీరికి కాటన్ పరిశ్రమకు సంబంధించిన వర్క్ ఆర్డర్ ఇస్తే వారు జీవనోపాధి పొంది కాటన్ పరిశ్రమ మళ్లీ జీవం పోసుకునే అవకాశం ఉంది. లేకపోతే త్వరలో సిరిసిల్లలో కాటన్ పరిశ్రమ శాశ్వతంగా మూతపడే అవకాశం కనిపిస్తుంది.





# బిజెపి అభ్యర్థులను సెస్ ఎన్నికల్లో గెలిపించండి

మొదటి పేజీ తరువాయి...

సెస్ ఎన్నికల్లో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని స్పష్టం చేశారు.దశాబ్దాల తరబడి సిరిసిల్ల,వేములవాడ నియోజకవర్గాల్లోని ప్రజలకు సేవాలందిస్తున్న సెస్‌ను,ఎలక్ట్రిసిటి బోర్డ్‌లో విలినం చేయడం కాయమని ఆరోపించారు.ఓటు వేసే ముందే ఒక్క క్షణం ఆలోచించే ఓటు వేయాలని కోరారు.కాంట్రక్టులు,కొనుగోళ్ల పేరుతో కోట్ల రూపాయలను దోచుకుంటు సెస్‌ను దివాళ తీయించిన ఘనత టిఆర్ఎస్‌కే దక్కుతుందని విమర్శించారు.అవినీతి పరులు ఆటకట్టించి,సెస్‌ను కంటికి రెప్పలా కాపాడుకోవడం కోసం బిజెపి ఎల్లవేళలా ముందుటుందని పేర్కొన్నారు.దాదాపు 87వేల మంది ఓటర్లు సెస్ ఎన్నికల్లో పాల్గొంటారని తెలిపారు.గతంలో లాబాల్లో ఉన్న సెస్‌ను నష్టల్లోకి నెట్టింది టీఆర్ఎస్ నాయకులే అని మండిపడ్డారు.33 కోట్ల అవినీతి స్కామ్ చేసిన వ్యక్తిని టీఆర్ఎస్ సెస్ ఎన్నికల్లో పోటీ చేయడం దేనికి నిదర్శనం అని ఆయన ప్రశ్నించారు.బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే,గతంలో జరిగిన అవినీతిని బయట పెట్టి,చట్టపరంగా చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు.సెస్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సెస్ ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు డబ్బులు పంచుతున్నారనే ప్రచారం జరుగుతుందని అన్నారు.ఓటర్లు సెస్ భవిష్యత్ కోసం ఆలోచించి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఉమ్మడి రాష్ట్రంలో లాబాల్లో ఉన్న సెస్‌ను దివాళ తీయించడంలో ఎవరి పాత్ర ఉందో అనే విషయాన్ని ఓటర్లు గమనించాలన్నారు.ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓట్లు వేయాలన్నారు.బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే,సెస్‌ను మరింత అభివృద్ధి చేసి,ప్రజలకు సేవలందిస్తామని పేర్కొన్నారు.

# రైతన్నలకు, నేతన్నలకు పెద్దపీఠ వేసిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ సెస్ ఎన్నికల్లో జిల్లాలో జరుగుతున్న అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ రైతులు, నేతన్నలతో టెలి కాన్ఫరెన్స్‌లో సంబాషించారు. నేతన్నల జీవనాదారం కోసం బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాం, కెసిఆర్ కిట్‌ల ఆర్డర్‌ల ద్వారా ఇప్పటికే 2 వేల కోట్లకు పైగా ఆర్డర్‌లతో నేతన్నల స్థితిగతులను, జీవనాదార పరిస్థితిని మార్చిందన్నారు. అలాగే అపెరల్ పార్క్ నిర్మాణం, వర్కర్ టూ ఓనర్ షెడ్ల నిర్మాణం కూడ మార్చి నెలలోగా పూర్తి చేసుకుంటున్నట్లు తెలిపారు. మూడు నెలల్లోగా సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంబించుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రైతన్నల కోసం ఎవరు ఊహించని విదంగా ఎకరానికి 10 వేల చొప్పున తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇస్తూ రైతుబందు ఇస్తుందని తెలిపారు. రైతుబందుతో అన్నదాతకు ఆత్మబందువుగా నిలుస్తున్న రైతుబందు ఇప్పటి వరకు 9 విడతల్లో 57,882 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. పదవ విడత నిధులు 7600 కోట్లు ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేస్తామన్నారు. రైతుబందు సుమారు 66 లక్షల మంది తెలంగాణ రైతులకు లబ్ది కలుగుతుందని కెటిఆర్ తెలిపారు. రైతుబందు విజయంతో కేంద్ర ప్రభుత్వం సహా ఇతర రాష్ట్రాలు తెలంగాణ స్పూర్తిగా రైతుబందు లాంటి పథకాన్ని చేపట్టిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రైతు బీమాతో రైతన్నలకు ఒక గొప్ప భరోసాను అందించిన మానవీయ సర్కార్ తమదన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు సుమారు 94 వేల రైతు కుటుంబాలకు 4700 కోట్ల భీమా పరిహారం చెల్లించామన్నారు. సమైఖ్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన చెరువులకు స్వరాష్ట్రంలో మిషన్ కాకతీయ పథకంతో ప్రాణం పోశారని చెప్పారు. మిషన్ కాకతీయతో తెలంగాణలోని 27,625 చెరువులకు పునర్వైభవం వచ్చిందన్నారు. దీంతో లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ పూర్తి చేసి తెలంగాణను ఒక సజీవ సాగునీటి క్షేత్రంగా మార్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. విద్యుత్, సాగునీటి సౌకర్యాలు మెరుగుపడడంతో లక్షలాది అదనపు ఎకరాలు సాగులోకి వచ్చి తాగు, సాగునీరుకు కొరత లేకుండ అయిందన్నారు. 2014లో 68 లక్షల మెట్రిక్ టన్నులున్న తిండిగింజల ఉత్పత్తి ప్రస్తుతం మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగిందన్నారు. వేలాది రూపాయల కోట్లతో ప్రతి గింజను కొంటున్న రైతుపక్షపాతి ప్రభుత్వం తమదన్నారు. తెలంగాణ రాక ముందు కరంటు కోతులు, దొంగ రాత్రి కరంటు సరఫరాతో రైతులు బోరు బావుల దగ్గర ప్రాణాలు పోగోట్టుకున్న దుస్థితి ఈ రోజు రాష్ట్రంలో లేదన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విదంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుమన్నారు. ప్రధానమంత్రి మోడి సొంత రాష్ట్రం గుజరాత్‌తో పాటు ఏ రాష్ట్రంలోనూ 24 గంటల విద్యుత్ ఎక్కడ లేదన్నారు. తెలంగాణలోని రైతన్నలకు కెసిఆర్ 24 గంటల పాటు ఉచిత కరంట్, నాణ్యమైన కరంట్‌ను అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత వ్యవసాయ ముఖచిత్రం సంపూర్ణంగా మారిపోయిందన్నారు. రైతన్నల సమగ్ర సంక్షేమం, అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న కెటిఆర్ తెలంగాణ ఏర్పాటు తరువాత జరిగిన ప్రతి ఎన్నికల్లోను రైతాంగం తమకు మద్దతుగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో రైతన్నల ఆశీర్వాదం తమకు ఉంటుదన్న విశ్వాసాన్ని వ్యక్త పరిచారు. జిల్లాలో జరుగుతున్న సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని మంత్రి కెటిఆర్ కోరారు. జిల్లాలోని రైతులు, నేతన్నలు, వినియోగదారులు ఓట్లు వేస్తున్నది పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులకు కాదు నాకు, కెసిఆర్‌కు అన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని అభ్యర్థులను గెలిపిస్తారనే నమ్మకం ఉందని తెలిపారు.

# ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకాలపైన అవగాహన

మంథని - ప్రభాతవార్త




ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకంపై స్థానిక ఎంపిడివో కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదనాచారి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద తయారీ సేవా రంగ పరిశ్రమల స్థాపనకు కేంద్రప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీలపైన అవగాహన కల్పించారు. 18సంవత్సరాలు నిండిన ఉత్సాహవంతులైన యువకులు, చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ఆసక్తి గలవారు స్వచ్ఛంధ సంస్థలు,స్వశక్తి మహిళా సంఘాలు సొసైటీ రిజిస్ట్రేషన్ కింద రిజిస్టర్ అయిన సంస్థలు ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధి కల్పనా పథకాల కింద ఇదివరకు లబ్ధిపొందిన వారు ధరఖాస్తు చేసుకోవటానికి వీలులేదన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వార లాబాలు ధరఖాసు విధానం అదే విధంగా ఇది వరకు ప్రారంబి. ంచిన వ్యాపార వివరాలు తెలిపేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఇవో శ్రీనివాస్‌రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిపిఎం రవి, మంథని లోని వివిధ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## కారు ప్రమాదానికి కారణం అధికారుల నిర్లక్ష్యం

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలో శుక్రవారం తెల్లవారుజామున ఆర్టీసీ డిపో వద్ద జరిగిన కారు ప్రమాదం పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం మూలంగానే జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ ఆరోపించారు. శుక్రవారం కారుప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రధాన రహాదారిపైన ఆర్అండ్‌బి అధికారులు, విద్యుత్ శాఖ అదికారులు,మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే నేడు కారు ప్రమాదం జరిగిందని ప్రమాదం తీవ్రస్థాయిలో జరిగినను ప్రాణనష్టం జరుగకపోవటం అదృష్టమన్నారు. ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగినను ఏలాంటి జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. రోడ్డు మద్యలో కేవలం ఒకే విద్యుత్ స్థంబం పెట్టడం అక్కడివరకు డివైడర్ లేకపోవటంతో రాత్రి సమయంలో స్థంభం కనిపించపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ఏలాంటి హెచ్చరికలు లేకపోవటం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయటంలో అధికారులు విఫలమైయ్యారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైన మూడుశాఖల అదికారులు స్పందించి ఇక్కడ ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ముత్తారం జూనియర్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ షేక్ లాయక్ అలీ హాజరై కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పైండ్ల శంకర్, అధ్యాపకురాలు ఎన్.జేరుషా కళాశాల విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసినందుకు అధ్యాపకులు జేరుషా, శంకర్‌లను ప్రిన్సిపాల్ షేక్ లాయక్ అలీ అభినందించారు.

## రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి

ముత్తారం, ప్రభాతవార్త.

కొత్తగా పాసు బుక్కులు వచ్చిన వారు, ఆన్‌లైన్ ధరణిలో డిఎస్ అయిన వారు, ఒక్కసారి కూడా రైతు బంధుకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే వెంటనే యాసంగి రైతు బంధు పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎఇఓ మౌనిక ఒక ప్రకటనలో సూచించారు. గడిచిన వానాకాలంలో బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ఇచ్చి, రైతు బంధు వచ్చిన రైతులు మళ్లీ దరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు, భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ ఇవ్వాలని సూచించారు.

## రైతుబంధుకు నూతన దరఖాస్తుల స్వీకరణ ఏఓ మోహన్

రామగిరి, డిసెంబర్23, ప్రభాతవార్త



మండలంలోని రైతులు డిసెంబర్ 20వరకు నూతనంగా పట్టదారు పుస్తకాలను పొందిన వారందరి నుంచి రైతుబంధు పథకంకు దరఖస్తులు స్వీకరించడం జరుగుతుందని ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భూక్య మోహన్ శుక్రవారం ప్రకటనలో కోరారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల, లొక్కకేసారం, రత్నాపూర్, మేడిపల్లి, పన్నూరు, బేగంపేట్, ఆదివారంపేట్, బుధవారంపేట్, లద్నాపూర్, వెలగలపహాడ్, సుంద్ధిళ్ళ, ముస్త్యాల, జల్లారం, ఉప్పర్లకేసారం గ్రామాల్లోని పలువురు రైతులు ఇటీవలే 20వరకు ధరణిలోంచి నూతనంగా పట్టదారు పుస్తకాలను పొందారని వారందరూ మండల ఏఈఓల వద్ద నూతన దరఖాస్తులను చేసుకొని రైతుబంధు పథకంను పొందాలని అన్నారు. గత వర్షకాలంలో దరఖాస్తులు సమర్పించివారు మళ్ళీ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. నూతనంగా దరఖాస్తులు చేసుకొనే వారు దరఖాస్తుతో పాటు భూమిపాసు బుక్ జిరాక్స్, తాసీల్దార్ డిజిటల్ సంతకం డిఎస్ పేపర్, ఆదార్‌కార్డు జీరాక్స్, బ్యాంకు బుక్ జీరాక్స్‌లతో తమతమ రైతు వేధికల్లో ఏఈఓల వద్ద దరఖాస్తులను సమర్పించాలని మండల వ్యవసాయాధికారి భూక్య మోహన్ ప్రకటనలో కోరారు.

## టార్గెట్ డిసెంబర్ 31 ?

**- వెనుకాడుతున్న సబ్ కాంట్రాక్టర్లు**

**- సంవత్సరాలు గడుస్తున్న నానుతున్న సమస్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుల సమస్యల అలాగే మిగిలిపోతుంది. దాదాపు రెండు సంవత్సరాల కాలం గడిచి వందలాది మంది బాధితులు రామచంద్రా అంటూ రోధిస్తున్నప్పటికీ ఏ నాయకుని గుండె కరగడం లేదు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసి కోట్లాది రూపాయలు వసూలు చేసిన దళారులు సబ్ కాంట్రాక్టర్ల నుంచి అన్యాయంగా వసూలు చేసిన డబ్బులు వాపస్ కావాలని కార్మికులు ఎన్నో ఉద్యమాలు చేశారు. రామగుండం ప్రజాప్రతినిధి ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఎన్ని సార్లు హామీలు ఇచ్చిన హామీలు అలాగే ఉండిపోతున్నాయి. అమాయక కార్మికుల నుంచి ఒక్కొక్క ఉద్యోగానికి అయిదు నుంచి ఎనిమిది లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేసిన వారు తిరిగి డబ్బులు వాపస్ ఇవ్వడానికి ధైర్యం చేయడం లేదు. గడిచిన మూడు నెలలుగా వాయిదాలతోనే సరిపోతుంది. కార్మికులు నోరు మూసుకొని డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ వాయిదా గోదావరిఖని ఎసిపి సమక్షంలో ఒ ప్పందం జరిగిందని, ఈ సారి తప్పక డబ్బులు వస్తాయనే ధీమాలో కార్మికులున్నారు. అయితే ఇద్దరు సబ్ కాంట్రాక్టర్లలో ఎవరూ కూడా అఖిల పక్షం నాయకులు చెప్పిన డబ్బులు వాపస్ చెల్లించడానికి ముందుకు రావడం లేదని తెలిసింది. ఈ డిసెంబర్ 31వ తేదీ వరకు డబ్బులు వాపస్ ఇవ్వకుంటే కార్మికులు ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

# నేరాలు-దారుణాలు

## కాకతీయ హైస్కూల్‌లో ముందస్తు క్రిస్‌మస్ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు క్రిస్‌మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా హాజరైన గోదావరిఖని ఫాస్టర్ శ్యామ్యూల్ సుందర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచానికి శాంతిని భోదించిన మహానీయుడని ఆయన అన్నారు. ఈసందర్భంగా ఆయన ఆలపించిన గీతాలు పలువురి ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు భోధనలు ఆచరణీయమన్నారు.విద్యార్థులు అన్ని మతాలను గౌరవిస్తూ విలువలతో విద్యనుఅభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ జాన్‌వాసా, పాఠశాల డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వేడుకలు, సంస్కృతిక కార్యక్రమాలు

రామగిరి, డిసెంబర్23, ప్రభాతవార్త



సింగరేణి 133వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా మండలం లోని సెంటీనరీ కాలనీ రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ3, ఏపిఎల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వేడుకలను సంబంధిత అధికారులు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి కార్మికులకు, కారికుల కుటుంబాల సభ్యులను కన్నువిందు చేశారు. అదే విధంగా ఈ 133వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌లను ఆర్జీ3,ఏపిఎల జీయంలు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎన్‌వికె శ్రీనివాస్‌లు ప్రారంభించారు. అదే విధంగా గనుల్లోని వివిధ యాంత్రాలను వాటి పనీ తీరును కార్మికుల కుటుంబాలకు అర్థమయ్యేలా భారీ యంత్రాలకు సంబంధించిన డెమోలను పరిశీలించారు. అనంతరం సాయంత్రం కార్యక్రమంలో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి కార్మికులను ఉత్తేజపరిచారు. అనంతరం ఉత్తమ పర్యవరణహిత క్వార్టర్లుగా ఎంపికైన వారికి, అదే విధంగా ఆవిర్భావ దినం పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి, ఉత్తమ ఉద్యోగులకు, అధికారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ, ఏరియా ఉపాధ్యక్షులు, తదితర అధికారులున్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం, క్రీడా సామాగ్రి వితరణ

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని ఖమ్మంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గ్రేటర్ అట్లాంటా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ సౌండ్ సిస్టం, క్రీడా సామాగ్రిని అందించారు. 25వేల రూపాయల విలువజేసే సౌండ్ సిస్టం, 5వేల రూపాయల విలువజేసే క్రీడా సామాగ్రిని శుక్ర వారం గ్రామ సర్పంచ్ సముద్రాల రమేష్ సమక్షంలో పాఠశాలకు ప్రభాకర్ దంపతులను సర్పంచ్ సముద్రాల రమేష్ అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు కె.అనురాధ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE NAME**

I.SURAKANTI NARAYANA
S/O SURAKANTI RAJA REDDY,
aged 49 years, Occupation:Agriculture,
R/o,H.No 3-45,Katlakunta, Medipalle
Mandal,Jagtial District-505453, TS shall
hence forth be known as
SURAKANTI NARAYANAREDDY
S/O SURAKANTI CHINNA RAJA REDDY.

# సన్మార్గం సమాజంలో గుర్తింపునిస్తుంది

**చొప్పదండి ప్రభాతవార్త:**

విద్యార్థులు సన్మార్గంలో పయనిస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్ థెరిస్సా పాఠశాలలో పాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ అద్యక్షతన నిర్వహించిన క్రిస్‌మస్ వేడుకలలో వారు పాల్గోని మాట్లాడారు. సెయింట్ మధర్‌థెరిస్సా పాఠశాల ఆద్వర్యంలో అన్ని రకాల పండుగమహోత్స వాలను నిర్వహించడం అభినందనియమని అన్నారు. జీసస్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారి విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిలోని ప్రతిభా



పాటవాలను వెలికితీయడంతోపాటు సాంప్రదాయాలను వారికి గుర్తు చేసినట్లు అవుతుందని అన్నారు. ప్రతివిద్యార్థి ముందస్తు ప్రణాళికతో చదువును కొనసాగిస్తే జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను సాకారం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు, భూపాలపట్నం ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, కొలిమికుంట సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, తెలుగు బాష సంఘం రాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్, ట్రస్మా కోశాధికారి కుర్మచలం రత్నాకర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ గణిత మేదావి ఐఐటి రామయ్య

**చొప్పదండి ప్రభాతవార్త:**



భారతదేశపు కీర్తి పతాకాన్ని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగుర వేసిన మహా గణిత శాస్త్రవేత్త గణిత పితామహుడు శ్రీనివాస రామా నుజన్ జయంతి సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కారామయ్య ను వారి నివాసంలో కలిసినట్లు విశ్రాంత ప్రిన్సిపల్ ఎన్. సదాశివశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. రామయ్య వాస్తవ సంఖ్య విశ్లేషణ లాంటి జటిలమైన సబ్జెక్టును కూడా విద్యార్థులకు సులభ రీతిలో అర్థమయ్యే విధంగా బోదించేవారు. విద్యాబోధన మాతృబాషలో జరగాలన్నది అయన ధృఢ సంకల్పం ఇలాంటి గణిత మేదావులను కలిగి ఉండడం మన తెలుగు జాతికి గర్వకారణమన్నారు. అనంతరం విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్. సదాశివశర్మ ,దర్శన సంపాదకులు ఎం. వెంకటరమణ శర్మ కలిసి రామయ్యను శాలువాతో సత్కరించారు.

## బిఎస్పీ నేతలపై దాడి అమానుషం

**రామడుగు ప్రభాతవార్త:**

గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామ పంచాయితి అనుమతితో నిర్మిస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ జెండా గద్దె నిర్మాణాన్ని అడ్డుకుని పార్టీ జిల్లా ఇంచార్జీ నల్లాల రాజేందర్ మండల కన్వీనర్ పొత్తూరి సురేష్ లపై దాడి చేసిన సంఘటన పట్ల బహుజన సమాజ్‌పార్టీ మండల కన్వీనర్ కల్లపల్లి తిరుపతి ఒక ప్రకటనలో ఖండించారు. దాడికి పాల్పడిన బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఉపసర్పంచ్ దాది జలపతి, దాది హరీష్, దాది వంశీ తదితరులపై వెంటనే క్రిమినల్ కేసు బుక్ చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్థానిక శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఈ దాడికి బాద్యత వహించి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఎమ్మెల్యే రవిశంకర్ ఇంటిముందు తమ కార్యకర్తలతో కలిసి నిరవదిక దీక్ష చేస్తామని హెచ్చరించారు.

## సంక్షేమ బోర్డు ఏర్పాటు కృషి చేయాలని వినతి

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ కమాన్‌ఫూర్ సర్పంచ్ నీలం సరితకు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కృషి చేయాలని, సంక్షేమ పథకాలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత బంధు, బిసి రుణాలు తదితర వాటిలో 20శాతం కోటా కేటాయించేలా, నామినేటెడ్ పథకాలలో ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించేలా కృషి చేయాలని ఈ వినతి ద్వారా సర్పంచ్‌కు విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి తదితరులున్నారు.

## గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్య

**చొప్పదండి ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యనువిద్యార్థులకు అందించడం హర్షనీయమని మండల తహసీల్దార్ అంబటి రజిత అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ పాఠశాలలో కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు అద్యక్షతన నిర్వహించిన ముందస్తు క్రిస్‌మస్ వేడుకలలో వారు పాల్గోని మాట్లాడారు. ఆర్నకొండ ఇలాంటి గ్రామీణ ప్రాంతాలలో కార్పోరేట్‌కు దీటుగా విద్యను అందించడం గొప్ప విషయమని పేర్కొంటూ పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి విద్యార్థి ముంస్తు ప్రణాళికతో ముందుకువెళితే విజయావకశాలు మెండుగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు మతాలకతీతంగా అన్ని పండుగలు అభిరుచులను తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి పలువురు బోధన బోధనేతర సిబ్బంది గ్రామస్తులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



పెద్దపల్లి నియోజక వర్గంలోని రాఘవాపూర్‌లో గల బిఆర్ఎస్ కార్యాలయంలో గౌరెడ్డి పేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బిజెపి పార్టీకి చెందిన నాయకులు, మహిళలు, యువకులు బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. వీరికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ కొమ్ము గంగ, వార్డు సభ్యులు చాట్ల కిష్టస్వామి, శ్రీరాముల ప్రశాంత్, నెతెట్ల లక్ష్మణ్, చాట్ల నరేష్, యాదవ సంఘం అంబటి చైతన్య, కొమ్ము రాజేందర్, దిడ్డి సాయి, రాంచందర్‌లున్నారు. సిఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపిడి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, రైతు బంధు మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, మాజీ ఎంపిటిసి రవీందర్, బండారి తిరుపతి, జంగ తిరుపతి, మాజీ సర్పంచ్ ఆషాద్రి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మెహ్బాఇన్, కౌన్సెలర్లు పైడ పద్మ రవి, గాదె మాధవి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## కోరుట్ల వార్త

## ఉన్నత స్థానానికి ఎదిగిన వ్యక్తులు సమాజానికి సేవ చేయటం గొప్పవిషయం

**- జడ్పీచైర్మన్ పుట్ట మధు**

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



ఉన్నతస్థానానికి ఎదిగిన వ్యకు_లు సమాజాని సేవచేయాలనే తపన ఉండటం గొప్పవిషయని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో బెస్ట్ రన్నర్స అసోషియేషన్ వారిచే రూ.1.80లక్షల విలువైన సామాగ్రిని పాఠశాలకు ఉచితంగా అందించారు. ఈ సందర్బంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఉన న్నత స్థానానికి చెందిన వ్యక్తులు స్వార్థంగా ఆలోచించకూడదని సమాజానికి సేవచేయాలనే తలంపు ఉండాలన్నారు.ఇలాంటి గొప్పగుణం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. బెస్ట్ రన్నర్స్ ప్రతినిధి కోలేటి సతీష్ మాట్లాడుతూ సుమారు 550 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సేవచేయటానికి ఈ సంస్తను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందితే అక్కడ చదువుకునే విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. ఈ సందర్బంగా కెనరా బ్యాంకు మంథని శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో 6 గురు ఉత్తమ విద్యార్థులకు రూ.5వేల చొప్పున స్కాలర్ షిప్పలను అందించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధాయుడు సంపత్‌రావు అధ్యక్షత వహించగా జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిటిసి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, స్తానిక సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎస్ఎంసి చైర్మన్ బొడ్డు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమురయ్యకు సన్మానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో నూతనంగా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఈర్ల కొమురయ్యను పెద్దపల్లి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అక్కపాక నరేష్, దేవసాని ధర్మయ్య, తిర్మల్, లింగమూర్తి, రావూఫ్, రమేష్, తిర్రి తిరుపతి, శ్రీనివాస్, చంద్రమౌళి, ప్రసాద్, విజయ్ తదితరులున్నారు.

## మహాధర్నాకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**ముత్తారం, ప్రభాతవార్త.**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు మహాధర్నా కార్యక్రమానికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో ముత్తారం మండల బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో శుక్రవారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్ రావు, గాదం స్రవంతి శ్రీనివాస్, మేడగోని సతీష్ కుమార్, పులిపాక నగేష్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

జగిత్యాల వార్త

## రూ. 2.50 లక్షల ఎల్‌వోసి అందజేత

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన మడిగల లతకు శుక్రవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ రూ.2.50 లక్షల ఎల్‌వోసిని అందజేశారు. మడిగల లత ఆనారోత్యంతో బాధపడుతుండగా వైద్య సహాయం కోసం మంత్రి ఈశ్వర్‌ను కుటుంబ సభ్యులు కలువగా కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఆర్థం చేసుకొని మంత్రి సీఎం సహాయ నిధి నుంచి ఎల్‌వోసి మంజూరు చేయించారు. శుక్రవారం హైదరబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఈశ్వర్ ఎల్‌వోసిని లబ్దిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మృతుని కుటుంబానికి రూ.23 లక్షల ఆర్థిక సహాయం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



సింగపూర్‌లో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల జిల్లా వాసి కుటుంబా నికి తోటివారు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. జగిత్యాల మండ లం రఘురాములకోట గ్రామా నికి చెందిన వన్నల మల్లేషం (41) గత నెల నవంబర్ 25న ప్రమాదవ శాత్తు సింగపూర్‌లో చని పోయాడు. విషయం తెలసుకున్న సింగపూర్‌లో నివసిస్తున్న, జగిత్యాల ప్రాంతానికి చెందిన పెద్ది చంద్రశేఖర్‌రెడ్డి, మంచాల మహేష్, సింగపూర్ తెలుగు సమాజం. నిరుపేదయినా మల్లేషం మృతి పట్ల వెంటనే స్పందించి సోదరుని కుటుంబా నికి ఆర్థికంగా అండగా ఉండాలని అనుకున్నారు. తక్షణ సహాయంగా సింగపూర్ తెలుగు సమాజం సభ్యులయిన బోమ్మరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ.50000, రుద్రా భూంరాజ్ రూ.25000, మల్లేషం పనిచేస్తున్న కంపెనీ వారు రూ.50000 మల్లేషం కుటుంబా నికి అందజేశారు. సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షులు కోటిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ది చంద్రశేఖర్‌రెడ్డి, మంచాల మహేష్‌ల సహకారంతో పలువురు దాతలు నిధులను అందించారు. తెలుగు సమాజం ద్వారా రూ.3.69 లక్షలు, మల్లేషం పనిచేస్తున్న పిఈసి కంపెనీ యాజమాన్యం, అధికారులు, సిబ్బంది రూ.18.11 లక్షలు మొత్తం రూ.23.05 లక్షల నిధులు జమ కాగా మల్లేషం కుమారులైన వన్నల రిషిత్ కుమార్ పేరిట రూ.10.50 లక్షలు, వన్న మిధునరాజ్ పేరిట రూ.10.50 లక్షలు చొప్పున జగిత్యాల లోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి బాండ్లను మల్లేషం భార్య జ్యోత్నకు శుక్రవారం అందించారు. మరో రూ.80 వేలు పిల్లల బ్యాంకు ఖాతాలో జమచేయగా మిగిలిన రూ.1.25 లక్షలను ఖర్చుల నిమిత్తం మల్లేషం భార్యకు అందించారు. దాతల సహకారంతో రూ.23.05 లక్షల జమకాగా కంపెనీ నుండి ప్రభుత్వం ద్వారా ఇన్సూరెన్స్ మొత్తాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు పెద్ది చంద్రశేఖర్‌రెడ్డి, మంచాల మహేష్‌లు తెలిపారు.

# కష్టపడితేనే ఉన్నత శిఖరాలు

### జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యన భ్యసించి, ముందడుగు వెయ్యాలని, విజయం సాదించా లన్న లక్ష్యంతో చదివినప్పుడే ఉన్నత వ్యక్తు లుగా ఎదగగలమని జిల్లా పరిషత్ చైర్‌ప ర్సన్ దావ వసంతసురేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. పట్టణంలోని బండారి గార్డెన్స్‌లో శ్రీవాణి జూనియర్ కాళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత, మున్సి పల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి, ఇండియన్ రెడ్



క్రాస్ సొసైటీ జిల్లా కమీటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కౌసల్య టిపిటి కళాశాల కరస్పాండెంట్ ఎంవి నరసింహారెడ్డి, సిరిసిల్ల రాజేంద్ర శర్మతో పాటు కళాశాల అద్యాపక బృందం దామో దర్ రావు, జె.రంగారెడ్డి, క్యాథం వేణుగోపాల్. పి.సుదీర్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువును ఆపొద్దనీ అన్నింటినీ తట్టుకొని నిలబడితేనే విజయం వర్తిస్తుందన్నారు. చదువుల్లో సమాజ సేవలో ముందుండాలని క్రమశిక్షణతో కూడిన విద్య, సమాజం పట్ల అవ గాహన పెంచుకొని, ఉన్నత చదువులు చదివి, గొప్పగా ఎదగాలని మన స్పూర్తిగా కోరుకుంటు న్నాన న్నారు. కాగా మన ఎదుగు దలకు తోడ్పడిన తల్లి దండ్రులను, గురువులను, సహకరించిన మూలా లను ఎన్నడూ విస్మరించ రాదన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## వైభవంగా మానసలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సులో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మానస విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పాటలతో నిర్వహించిన మ్యూజిక్ ప్రోగ్రాం అందరిని అలరించాయి. చిన్ని చిన్ని క్రిస్మస్ వేషధారకులతో పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ వాతావరణాన్ని తలపించింది. క్రిస్మస్ ట్రీ చూపరులను ఆకట్టుకోగా చిన్నారులతో క్రిస్మస్ కేక్‌కట్ చేయించిన పాఠశాల యాజమాన్యం కేక్‌తో పాటు స్వీట్లు పంపిణీ చేయించి క్రిస్మస్ ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ రజితారావు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగిన భారతావనిలో ఇతరుల పండుగలను గౌరవించే సంస్కృతి ఉందని అన్నారు. ప్రతిఏటా మానస ఎక్సెలెన్సులో అన్ని మతాల పండుగలను వైభవంగా జరుపుకోవడం మా సంప్రదాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికారావు, సుమన్‌రావులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## ముస్లిం నాయకుల ఆధ్వర్యంలో అయ్యప్ప భిక్ష

*ధర్మపురి, ప్రభాతవార్త :*



ధర్మపురి మండల కేంద్రానికి చెందిన ఇరువురు ముస్లిం నాయకులు స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మపురికి చెందిన మహమ్మద్ జహంగీర్, షబీర్‌లు కలిసి అయ్యప్పదీక్షాపరులకు భిక్షను ఏర్పాటు చేయగా, స్థానికులు ఇరువురు ముస్లిం నాయకులను అభినందించారు.

## విద్యుత్ పోల్ పడిపోయి ఇద్దరికి గాయాలు

*ధర్మపురి, ప్రభాతవార్త :*

ధర్మపురి మండల కేంద్రంలో కోర్టు ఆవరణలో విద్యుత్ పోల్ పడిపోయి ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కోర్టు సమీపాన మార్కెట్ యార్డులో నుండి ధాన్యాన్ని వాహనంలో లోడ్ చేసుకొని వెళ్తుండగా మార్కెట్ యార్డు ముందు సర్వీస్ వైర్లు ధాన్యం బస్తాలకు తగలడంతో ప్రమాదవశాత్తూ విద్యుత్ స్థంభం పడిపోయింది. దీంతో కోర్టుకు వచ్చిన కోరుట్ల మల్లేష్, కట్ట రాకేష్ అనే వ్యక్తులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార విజేతకు సన్మానం

*కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరిలో ఏదో ఒక సృజనాత్మక దాగి ఉంటుందని ప్రముఖ కవి, రచయిత, దర్శకుడు, వారాల ఆనంద్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ అల్ఫోర్స్ విద్యా సంస్థలో, తెలంగాణ తెలుగు భాష సంరక్షణ సంఘం, శాతవాహన లయన్స్‌క్లబ్ సమ్యుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార అవార్డ్‌ను అందుకున్నందుకు ఆనంద్‌ను సన్మనించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రచనలు, కవిత్వ అక్షర పంటలను పండించిన ఆనంద్‌కు ప్రతిష్ఠత్మకమైన అవార్డ్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నో రచనలు, కవిత్వాలను తెలుగులోకి ఆనంద్ అనువదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మనోహర చారి, ఇనుగుర్తి రమేష్, కిషన్, సత్యనారాయణ, హెమెందర్, తదితరులు పాల్గొన్నారు.

## భగవతి స్కూల్‌లో రైతు దినోత్సవ వేడుకలు

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*




రైతు దినోత్సవంను పురస్కరించుకొని నగరంలోని భగవతి స్కూల్‌లో, శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు స్కూల్ చైర్మన్ రమణరావు పేర్కొన్నారు. విద్యార్థులు పల్లె వాతవరణా నికి సంబంధించిన పాటలు, నృత్యాలతో అలరింపజేశారు. ఈ సందర్భంగా రమణ రావు మాట్లాడుతూ వ్యవసాయం, పనిముట్ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రైతులు పడే కష్టాలను, వారు ఎదుర్కొనే ప్రకృతి వైపరిత్యాల గురించి వివరించారు. దేశంలోని రైతులందరకి రైతు దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరా స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*



కోరా హైస్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ సంబరాలు నిర్వహించినట్లు, పాఠశాల డైరెక్టర్ వంగల సంతోష్ రెడ్డి తెలిపారు. నగరంలోని కోరా హైస్కూల్‌లో, శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో బాగంగా యేసు క్రీస్తు జననం గురించి వివరించేలా విద్యార్థులు నాటికలు చేసినట్లు ఆయన తెలిపారు. శాంటాక్లాస్ వేషధారణలో చిన్నారులు కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే డిసెంబర్ 25న జరిగే క్రిస్మస్ వేడుకలను, స్కూల్‌లో ముందస్తుగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి, సింహచలం, హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# డ్రమ్ సీడర్‌తో వరిని నేరుగా విత్తే విధానంపై అవగాహన సదస్సు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**
పట్టణంలోని ఆరపేటలో పుదుకారం చిన్నారెడ్డి రైతు పొలంలో డ్రమ్ సీడర్‌తో వరిని నేరుగా విత్తే విధానంపై క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సును రైతులకు ఎడిఎ కోరుట్ల దండె రమేష్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్‌తో వరిని నేరుగా విత్తుకోవడం వలన రైతులకు నారు పెంచే సమయం 30రోజులు, నాటు వేసే కూలీల ఖర్చు ఎకరంకు సుమారు రూ.500ల వరకు ఆదా అవుతుందని, మొక్కల సంఖ్య సమానంగా ఉండటం, చీడ పీడలు, దోమ ఉధృతి తక్కువగా ఉండటం, ఎరువులు, పురుగు మందు పిచికారి రైతులకు సులభంగా ఉంటుందన్నారు. పిలకలు ఎక్కువగా వచ్చి దిగుబడి ఎకరంకు సుమారుగా 3,4 క్వింటాళ్ళ వరకు ఎక్కువగా దిగుబడి వస్తుందని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ నాణ్యమైన దిగుబడిని సాధించవచ్చని తెలిపారు. పంట కోతకు 10-15 రోజులు ముందుగానే ఈ డ్రమ్ సీడర్ పద్ధతిలో రావడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎఒ షాహిద్ ఆలీ, ఎఇఒ రాజు, వినోద్, రైతులు పుదుకారం చిన్నారెడ్డి, మారు భాస్కర్‌రెడ్డి, గురిజెల లింగన్న బందెల రమేష్, పుదుకారం మోహన్‌తెడ్డి, గడ్డం మహేష్‌రెడ్డి, తీగల భూమరెడ్డి, పుదుకారం కిషోర్, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని నిరసిస్తూ ఈ నెల 26న గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న సింగరేణి పోరు దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం గోదావరిఖనిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి ఆవిష్కరించారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణిని బొంద పెట్టేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు. వీటిని అడ్డుకునేందుకు సింగరేణి పోరు దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మూల విజయారెడ్డి, దాతు శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, కల్వచర్ల క్రిష్ణవేణి, వంగ శ్రీనివాస్ గౌడ్, రఫీక్, నారాయణదాసు మారుతి, దీటి బాలరాజు, తానిపర్తి గోపాల్ రావు, జెవి రాజు, చెలుకలపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, కల్వల సంజీవ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, పర్లపల్లి బాబు, తోకల రమేష్ తదితరులున్నారు.

## విద్యార్థులకు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పానీయ సేవ

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మండలంలోని కుస్థాపూర్‌లోని ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగి సంకటి సేవను తహసీల్దార్ రవీంధర్ చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆకలితో ఏ విద్యార్థి పాఠశాలకు రాకూడదనే ఉద్దేశ్యంతో ట్రస్ట్ వారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ఉదయపు పోషాకాహర పానీయ సేవను అందించడంపై ట్రస్ట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. పోషకాహారం, ఆరోగ్యం, విద్య అనేవి పిల్లలకు భవిష్యత్‌కు తద్వారా దేశ భవిష్యత్‌కు అత్యంత పెట్టుబడులని తెలిపారు. విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి పానీస సేవ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కాగా ట్రస్ట్ జగిత్యాల జిల్లా ఇంచార్జి శ్రీకాంత్‌కి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నునావత్ రాజు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు డీలర్ మల్లయ్య, సర్పంచ్ సరికెల లక్ష్మి మహిపాల్, ఉపాధ్యాయులు షాహాబాజ్, శృతి, సునీత, గణేష్, లహరి, సంజన, విద్యార్థులు పాల్గొన్నారు.

## రా రైస్‌మిల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాంబాబు

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా రా రైస్ మిల్లర్స్ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన మైలారం రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైస్ మిల్లల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాగా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## బజాజ్ పల్సర్ పి 150ను ఆవిష్కరించిన జెఎన్.వెంకట్

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



పట్టణంలోని విజేత ఆటో మొబైల్స్ షోరూంలో నూతనంగా బజాజ్ పల్సర్ పి 150 మోటార్ సైకిల్ వాహనాన్ని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్ రంగంలో రోజురోజుకు కంపెనీలు పోటీపడుతున్న తరుణంలో యువతకు అనుగుణంగా వాహనాలు తయారుచేసి యువకులు మెచ్చే విధంగా ప్రత్యేకంగా మోడల్‌ను అందుబాటులోకి తెస్తుందని వాహన ప్రారంభం ధర రూ.1.19లక్ష నుండి మొదలకుని అన్ని రకాల బజాజ్ మోడల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. వాహనదారులు బజాజ్ షోరూంకి వచ్చి ఈ ప్రత్యేక మోడల్‌ను టెస్ట్ రైడ్ చేసి అనుభూతిని పొందాలన్నారు. నాణ్యమైన విడి భాగాల కొరకు ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశారాని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజేత ఆటోమొబైల్స్ యాజమానులు జంగపల్లి లింగారెడ్డి, రాసమోల్ల చంద్రశేఖర్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, మైనార్టీ నాయకుడు ఖుతుబోద్దిన్ పాషా, బాలు, మామిడి లక్ష్మారెడ్డి, కిరణ్, కేతన్, సేల్స్‌మేన్ అనిల్, అనాస్,మెకానిక్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ మృతదేహానికి నివాళులర్పించిన ఆర్ఎస్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో 13వ వార్డు కౌన్సిలర్ సిద్ధ కనకయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని శుక్రవారం ఉదయం డిఎస్పి రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే రమణారావు పూసాల చేరుకొని కనుకయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెంట నియోజకవర్గ డిఎస్పి ఇంచార్జి దాసరి ఉష ఉన్నారు. మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్ సిద్ద కనకయ్య మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కోరుట్ల, ప్రభాతవార్త**
పట్టణంలోని శివసాయి ఆస్పత్రిలో యశోద ఆస్పత్రి సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 350మంది రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ యూకో, రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస ్పత్రి వైద్యులు బోగ శంకర్, బోగ శ్రీలత, యశోధ ఆస్పత్రి వైద్యులు మనీష, ఉమాశంకర్, ప్రశాంత్, శివాణీరావు, మోహన్, ఆస్పత్రి సిబ్బంది రామారావు, సురేష్, కిరణ్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాలకు బయల్దేరిన బిఆర్ఎస్ శ్రేణులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



కేంద్ర వైఖరిని నిరసిస్తూ అన్ని జిల్లా కేంద్రాల్లో మహా ధర్నా నిర్వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు జగిత్యాలలో చేపట్టనున్న మహాధర్నాకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో మెట్‌పల్లి నుండి మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీ సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, కౌన్సిలర్లు అన్ని మండలాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నియోజకవర్గ నాయకులకు ఘన సన్మానం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యా త్ర ఐదవ విడతను కోరుట్ల నియోజకవర్గంలో నియోజకవర్గ యాత్రను విజయవంతం చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా కే ంద్రంలోని దేవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పదాధికారుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్‌లను శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాంబారి ప్రభాకర్, పూదరి అరుణ, ఇల్లెందుల శ్రీనివాస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**
మున్సిపల్ పరిధిలోని పూసాలలోని శ్రీశంభులింగేశ్వరస్వామి దేవాలయ అయ్యప్పస్వాములు భక్త బృందం 41రోజుల దీక్ష కాలం పూర్తిచేసిన అనంతరం శుక్రవారం రోజున తాంత్రిక శ్రేష్ఠబ్రహ్మశ్రీ కుసుమ ప్రదీప్ గురుస్వామి చే ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. శబరిమల యాత్రకు బయలుదేరిన వారిలో కోడూరి శ్రీశైలం, బైరబోని రవీందర్, గోపు జగదీశ్వర్‌రెడ్డి, కాసం భూమయ్య, బొడిపల్లి సంతోష్, నోముల శ్రీనివాస్‌రెడ్డి, కొల్లూరి హరికృష్ణ, ఎలుక సంపత్ తదితరులున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బిజేపి రాజకీయంగా మూల్యం చెల్లించుకోక తప్పదు

## ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ అంబాల రాజేందర్ మాదిగ

పెద్దపల్లి,ప్రభాతవార్త :

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విస్మరిస్తే బిజేపి తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని,వర్గీకరణ పట్ల బిజేపి పార్టీ దాటవేసే ధోరణిని మోసపూరిత వైఖరిని మానుకోని న్యాయమైన వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మోసపూరిత ధోరణి నిరసిస్తూ వర్గీకరణ చేయాలంటూ ఎంఎస్పీ జెండాలతో నిరసన ప్రదర్శన ధర్నాను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను మోసం చేసి బిజేపి ఎట్లా అధికారంలోకి వస్తుందో ఆలోచించాలని



అన్నారు. 28 ఏండ్లు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉండి పార్లమెంట్‌లో బిల్లు పెట్టాల్సిన సమయంలో మౌనంగా వహించడం సిగ్గుచేటు అని అన్నారు. బిజేపి రాజకీయంగా ఎదగడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మాదిగలను మోసం చేసి అధికారంలోకి రావడం కలగానే మిగిలిపోతుందని హెచ్చరించారు. మాదిగల మౌనిన్ని చేతకాని తనంగా భావిస్తే బిజేపి రాజకీయంగా తగిన మూల్యించ్చుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తాండ్ర శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్‌పి రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ మంద రవి కుమార్‌మాదిగ, ఎంఎస్‌పి మంథని నియోజ కవర్గ ఇన్చార్జి మంథని చందు మాదిగ, నాయకులు కొండల రాజేందర్ కుమార్ మాదిగ, పల్లె బాపుమాదిగ, కొల్లూరి లింగన్న గౌడ్,ఎండి గని,కుక్క రవి,కాసిపేట రాజయ్య, మంథని లింగయ్య, సింగారపు సుధాకర్,గద్దల అనిల్‌కుమార్, నరికే మల్లేశ్వరి, అంబాల నరేష్, మాటూరి ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాలు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### - ఎంపీపీ రమాదేవి

ఎలిగేడు,ప్రభాతవార్త :



పరిసరాల పరిశుభ్రతపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు.స్వచ్ఛ శుక్రవారం లో భాగంగా అబ్బాపూర్ గ్రామంలో ప్రజా ప్రతినిధులు అదికారులతో స్వచ్ఛ కార్యక్రమములో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వల్ల గ్రామాలు అందంగా తయారవుతాయి అన్నారు. ఇంటి ఆవరణలో చెత్తా చెదారం లేకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఈర్ల మల్లేశం,ఉపసర్పంచ్ నాగిరెడ్డి,స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి,ఎంపీఓ కిరణ్ కార్యదర్శి అర్చనలను పాల్గొన్నారు.

## దిగ్విజయ్ సింగ్‌ను కలిసిన జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణకు వచ్చిన ఎఐసిసి సీనియర్ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యులు దిగ్విజయ్ సింగ్‌ను హైదరాబాద్‌లోని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డి నివాసంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దిగ్విజయ్ సింగ్‌కు జనక్ ప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం గాంధీ భవన్‌లో ముఖ్య కాంగ్రెస్ నాయకుల సమావేశంలో పాల్గొని తెలంగాణలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై జరిగిన చర్చలో వారితో కలిసి జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.

## సైజింగ్ కార్మికుల నిరవధిక సమ్మె

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలోని సైజింగ్ కార్మికుల కూలి రేటు చర్చలు విపలం అవడం వల్ల నిరవదిక సమ్మె చేయడం జరుగుతుందని జిల్లా సైజింగ్ కార్మికుల,డైయింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కిషోర్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో డిసిఎల్ రవీందర్,లెబర్ అధికారి రఫీతో కార్మికుల నాయకులతో కూలీ రేటు చర్చలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ నిత్యవసర ధరలు పెరగడంతో కూలీ రేటు సరిపోవడం లేదని అన్నారు.కూలీ రేటు 2500 పెంచాలని తెలియాజేయాగా యజమానులు 500 మాత్రమే పెంచడం జరుగుతుందని అన్నారు.చర్చలు విఫలం కావడంతో నేటి నుండి నిరవధిక సమ్మెకు చేయడం జరుగుతుందని తెలిపారు.సైజింగ్ కార్మికులు నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఐఎస్టియి న్యూ రాష్ట్ర కమిటి సభ్యులు సోమిశెట్టి దశరథం,యాజమానుల సంఘం నాయకులు గౌడ సురేష్, గాజుల రవి, రాము,సతీష్, యూసుపు,అంజయ్య, ప్రకాష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మోటర్లకు కెపాసిటర్‌లు అమర్చుకోవాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగించే రైతులు తమ మోటర్లకు విద్యుత్ కెపాసిటర్లు అమర్చుకోవాలని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఏస్ఈ సత్యనారాయణ అన్నారు. మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మోటర్లకు స్టార్టర్‌లకు ఎర్తింగ్ సరిగా అమర్చుకోవాలని, ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ తిరుపతి, ఏడీఈ ఆంజనేయరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహాధర్నాకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.




కేంద్రంలోని మోడీ సర్కారు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ సారథ్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ఏర్పాటు చేసిన రైతు మహాధర్నాకు రామగుండం బిఆర్ఎస్ నేతలు గోదావరిఖని నుంచి శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ బంగి మాట్లాడుతూ కేంద్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. రైతాంగానికి సిఎం కెసిఆర ఎల్లప్పుడూ అండగా నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతారని అన్నారు. ఆందోళన ద్వారా కేంద్రానికి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా రైతులకు పిలుపునిచ్చారు. తరలివెళ్లిన వారిలో కార్పొరేటర్లు, నాయకులు మూల విజయారెడ్డి, దాతు శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, కల్వచర్ల క్రిష్ణవేణి, వంగ శ్రీనివాస్ గౌడ్, రఫీక్, నారాయణదాసు మారుతి, దీటి బాలరాజు, తానిపర్తి గోపాల్ రావు, జెవి రాజు, చెలుకలపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, కల్వల సంజీవ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, పర్లపల్లి బాబు, తోకల రమేష్ తదితరులున్నారు.

## సెస్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న సహకార విద్యుత్ సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అదిశ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో అది శ్రీనివాస్ మాట్లాడుతూ సెస్‌లో జరిగిన అవినీతి విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుదంని అన్నారు.వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. సెస్ గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం జరిగిందన్నారు.సెస్ అవినీతి రహిత పాలన కొనసాగలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ,అకునూరి బాల్ రాజ్,సూర దేవరాజ్,కాముని వనిత, చొప్పదండి ప్రకాష్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి ధర్నాకు వెళ్లిన సర్పంచులు,నాయకులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



రైతు కల్లాలపై ఉపాధి హామీ పథకంలో అవకతకులు జరిగాయని తెలంగాణ ప్రభుత్వం పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం ఎలిగేడు మండలం నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే బిఆర్ఎస్ ధర్నాకు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజసర్సయ్య,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మాడ కొండల్‌రెడ్డి,ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,సర్పంచులు గొల్లె కావేరి భూమేష్,తంగేళ్ల స్వప్న కుమార్,ఐలయ్యయాదవ్,గోపు విజేందర్‌రెడ్డి,టిఆర్ఎస్ మండల్ ప్రెసిడెంట్ బైరెడ్డి రామిరెడ్డి,నాయకులు శరత్‌రెడ్డి,బద్దం తిరుపతిరెడ్డి,బూర్ల సత్యం, కవంపల్లి నారాయణ,బసంపెల్లి రాజేశం,పొన్నాల అనిల్‌కుమార్,బాసంపెల్లి వినోద్, శంకర్‌లతో పాటు పలువురు కార్యకర్తలు ధర్నాకు వెళ్లారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పిన్నంశెట్టి శ్రీధర్ గురుస్వామి 18వ అయ్యప్ప దీక్ష సందర్భంగా ఆయన నివాసంలో శుక్రవారం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ, ఫణీంద్రశర్మ, సునీల్‌శర్మ, భీర్నంది లక్ష్మీనర్సింహాచారి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక అర్చకులు, అభిషేకాలు ఏపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ గౌరవాధ్యక్షుడు గురుస్వామి చిదురాల నారాయణ చేతుల మీదుగా శ్రీధర్ స్వామికి ధర్మదండంను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గాజేంగి లక్ష్మీపతి, గెల్లె శ్రీనివాస్, తోట రాజు, మహేష్, వంగ శ్రీధర్, చలిగంటి వినోద్, రఘు, జాల వినోద్, అజయ్, గోనె రాము తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషి వల్లనే తెలంగాణలో నెంబర్ వన్ ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి

**- ఆర్జీ I జిఎం కల్వల నారాయణ - ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**- ఆహుతులను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సమష్టి కృషి వల్లనే తెలంగాణలో నెంబర్ వన్ ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి నిలుస్తుందని ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆర్జీ 1 ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. జిఎం కార్యాలయంతోపాటు సింగరేణి స్టేడియంలో వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిఎం కల్వల నారాయణ, సేవా అధ్యక్షురాలు కల్వల పద్మ నారాయణ, విశిష్ట అతిథులుగా టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షులుగా గండ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సింగరేణి జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాల్లోకి బెలూన్లను వదిలారు. తదనంతరం సింగరేణి స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను, ఫుడ్ కోర్టులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్జీ 1 ఉద్యోగులకు, అధికారులకు, సూపర్ వైజర్లకు, యూనియన్ ప్రతినిధులకు, ప్రబావిత ప్రాంతాల ప్రజలకు జిఎం సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అంకిత భావం, పట్టుదల, క్రమశిక్షణతో పని చేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, ప్రమాదరహిత సింగరేణిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలోనే ఆర్జీ 1 ఏరియాను మొదటి స్థానంలో నిలిపేందుకు అందరి సమష్టి కృషితోనే సాధ్యమైందని అన్నారు. మునుముందూ కూడా నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. రక్షణతో కూడిన ఉత్పత్తులు జరపాలన ఇ అన్నారు. సాయంత్రం సింగరేణి స్టేడియంలో వేడుకలను ఘనంగా చేపట్టారు. జబర్దస్త్



నటులు చేపట్టిన కామెడీ స్కిట్స్ ఆలరించాయి. ఉత్తమ ఉద్యోగులకు సన్మానం చేశారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ఏరియా సేఫ్టీ అధికారి సత్యనారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, లెవన్ గ్రూప్ ఏజంట్ చిలుక శ్రీనివాస్, వన్ గ్రూప్ ఏజంట బానోతు సైదులు, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, డిజిఎం సివిల్ నవీన్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ఆడిట్ అధికారి రాజం, డిజిఎం ఐఇడి ఆంజనేయులు, సర్వే అధికారి పి.ప్రభాకర్, ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఫారెస్ట్ అధికారి అభిలాష్, వసంత్ కుమార్, పర్సనల్ మెనేజర్ సలీం, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, శ్రావణ్, నరేణ్ చక్రవర్తి, అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల ఉన్నతాధికారులు, మెనేజర్లు, సంక్షేమాధికారులు, యూనియన్ నాయకులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.





# పట్టణంలో పారిశుద్ధ్యం పనులు పకడ్బందీగా నిర్వహించాలి

**- ఇండ్ల నుండి తడిచెత్త,పొడిచెత్త వేరుచేసి తరలించాలి**
**- పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి**
**- మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పట్టణంలోని 48 వార్డులలో పరిశుద్ధ్యం పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ పేర్కొన్నారు.జగిత్యాల మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరం యందు శుక్రవారం సానిటేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్.చైర్‌పర్సన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది జవాన్లు,పారిశుద్ధ్య పర్యవేక్షకుల సూచనలను పాటించి జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులలో 100 శాతం పారిశుద్ధ్యమును నిర్వహించుటకు కోరినారు.అదేవిధంగా గృహిణీల వద్ద నుండి తడిచెత్త,పొడిచెత్త వేరు చేయించి స్వచ్ఛ వాహనాలకు అందించేలా వారికి అవగాహన కల్పించి 100 శాతం తడిపొడి చెత్తగా వేరు చేసి డంపింగ్ యార్డులోని డిఆర్‌సిసి సెంటర్ కంపోస్ట్ యార్డుకు తరలించుటకు,పట్టణంను పరిశుభ్రముగా ఉంచి పర్యావరణ రహిత వాతావరణమును ఏర్పాటు చేయుటకు కోరినారు.పారిశుద్ధ్య కార్మికులకు చీపుర్లు,చేతి పనిముట్లు, యూనిఫార్మ్లు సకాలంలో అందే విధంగా ఏర్పాట్లు చేస్తూ, పారిశుద్ధ్య పనులు చేయు వాహనాలను మానిటరింగ్ చేయుటకు ఒక టెక్నీషియన్‌ను ఏర్పాటు చేసి వారి ద్వారా అన్ని వాహానాలను సమయానుకూలంగా నిర్వహించుటకు కోరినారు.పట్టణంలో పారిశుద్ధ్యమునకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినచో వెంట వెంటనే చర్యలు తెలుసుకోవాలని తెలిపారు.ఇట్టి దానిలో నిర్లక్ష్యం వహించిన యెడల సంబంధించిన చర్యలు తీసుకోవడం జరుగుంది.ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ బి.నరేష్,డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జె.రాజేశ్వర్,సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ బాల యెల్లం,ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్లు,ఎన్వీరాన్మెంటల్ ఇంజనీర్,జవాన్లు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సన్మానించిన ఆర్టీఏ రాష్ట్ర కమీషనర్ శంకర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆర్‌టిఏ స్టేట్ కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్,జగిత్యాల నూతన ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.రవిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- చెత్తను నూకపల్లి డంపింగ్ యార్డుకు తరలించాలి**
**- అదనపు కలెక్టర్ మంద మకరంద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టిఆర్‌నగర్‌లో చేపట్టిన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ పేర్కొన్నారు.పట్టణంలోని వార్డు నంబర్ 47,48 టిఆర్‌నగర్‌లో మంద మకరంద్ సందర్శించారు.వార్డులలో శానిటేషన్ పనులు సక్రమంగా అమలు జరుగుతున్నాయి లేదా అని పరిశీలించారు.వార్డులలో డ్రైయినేజీలు,కచ్చా డ్రైనేజి వ్యవస్థ,ఇంకుడు గుంతల పనితీరు చూసి స్థానికంగా ఉన్న వారితో తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.డంపింగ్ యార్డు సందర్శించి ఇంటర్ మీడియట్ డంపింగ్ యార్డు నుండి చెత్త సేకరణ చేసి నూకపల్లి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు.డిఆర్‌సిసి,పబ్లిక్ టాయిలేట్స్ తెరిచి ఉండాలని అధికారులకు సూచించారు.బస్తీ దవాఖాన పనులు పరిశీలించారు.అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని చెత్తను సేకరించి నూకపల్లి డంపింగ్ యార్డుకు పంపించాలని నూతన బస్తీ దవాఖానాలో రోగులకు వైద్యం సక్రమంగా అందించాలని సంబందిత అదికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,ఎస్సై,జవాన్లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ప్రశించే గోంతుకలపై కేసులు

**- ఈ నెల 29న కలెక్టరేట్ ఎదుట నిరసన**
**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే గొంతులకను కేసులు పెట్టడం జరుగుతుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజి ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవారం కార్మికభవనంలో బద్దం ఎల్లారెడ్డి 44వ వర్ధంతి వాల్ పోస్టర్ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజి ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి వాల్ పోస్టర్‌లను అవిష్కరించారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని రుపొదించిన హక్కులను,కనీస అవసరాలు అమలు చేయడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజల సంస్థలని అన్నారు.రాజ్యాంగ ఉల్లఘణ ప్రభుత్వాలు చేయడం జరుగుతుందని అన్నారు.అధికారంలోకి రాకముందు దోచుకొని దాచుకొన్న సొమ్మును ప్రజలకు పంచడం జరుగుతుందని ప్రచారం చేయడం లేదని అన్నారు.ప్రశ్నించే గొంతుకలపై ఈడి,ఐటి దాడులను చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజావ్యతిరేఖ విధానలపై ఈ నెల 29న దేశ వ్యాప్తంగా కలెక్టరేట్ ఎదుట నిరసన




కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామిలను నేరవేర్చడం లేదని అన్నారు.నిరుపేదల సోంత ఇంటి కళ అగిపోయిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు డబ్బ ఇండ్లులు అని డబుల్ బ్రెడ్ రూంలు లేవన్నారు.సిరిసిల్ల జిల్లాలో మహసభలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతంగా సాయిద పోరాట నాయకులు విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు.జనవరి 3న బద్దం ఎల్లారెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో పతం రవి, గుంటి వేణు, సామల మల్లేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకింత భావంతో అధికారి విధులు

**- గుర్తింపుగా అవార్డు అందుకున్న పద్మరాజు**

**రామగిరి, డిసెంబర్23, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో అకింత భావంతో 39ఏళ్ళుగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, ప్రసుత్తం ఆర్జీ3,ఏపిఎ ఏరియాలో సివిల్ డిపార్ట్మంట్ అధిపతిగా విధులు నిర్వహిస్తున్న పివిఎన్ పద్మరాజు ఉత్తమ అధికారిగా గుర్తింపుగా లభించింది. దీంతో 133వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆర్జీ3,ఏపిఎ జీయంలు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎన్‌వికె శ్రీనివాస్‌ల మీదుగా అవార్డును శుక్రవారం రాత్రి అందుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎ ఏరియాలో సివిల్ డిపార్ట్మంట్ అధిపతిగా పని చేస్తున్న పివిఎన్ పద్మరాజు (ఎస్‌ఈ) ఉత్తమ అధికారి అవార్డుకి ఎంపికయ్యారు. సింగరేణిలో 1982సంవత్సరంలో జాయిన్ ఓవర్ సీర్‌గా అయిన వీరు బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, కొత్తగూడెం, ఆర్జీ1,2, ఏరియాల్లో జూనియర్ ఇంజనీర్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, అదే విధంగా ఆర్జీ1,2,3, ఏపిఎ ఏరియాల్లో ఉన్నతాధికారుల సూచలనతో వివిధ హోదాల్లో అకింతభావంతో పనిచేశారు. ఈక్రమంలో ఉన్నతాధికారుల వద్ద అకింత భావంతో చేసే క్రమంలో వీరు విధులపట్ల క్రమశిక్షణ, పట్టుదలతో చేసిన కృషికి మంచి గుర్తింపును లభించింది. ఈ క్రమంలో ఈయన విధుల్లో మరింత చురుకుగా కింది స్థాయి అధికారులతో కలసి పనిచేస్తున్నారు. ప్రసుత్తం ఆర్జీ3,ఏపిఎ ఏరియాలో సివిల్ డిపార్టమెంట్ అధిపతిగా పివిఎన్ పద్మరాజు పని చేస్తున్నారు. ఈ క్రమంలో విధులకు ఉత్తమ అధికారిగా గుర్తింపుతో 133వ సింగరేణి ఆవిర్భావ దినం వేడుకల్లో ఆర్జీ3,ఏపిఎల జీయంలు టీవిరావు, ఎన్‌వికెల చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం పివిఎన్ పద్మరాజు-మాధవిలత దంపతులను శాలువాతో సన్మానించారు. అదే విధంగా అంతకముందు సివిల్ డిపార్ట్మంట్ కార్యయలంలోని ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు, వివిధ కాంట్రాక్టర్లు, ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆయన మరింతగా సంస్థ అభివృద్ధిలో పట్టుదలతో క్రమశిక్షణతో పనిచేస్తూ, మరిన్ని అవార్డును సొంతం చేసుకోవాలని అకాంక్షించారు.



# అల్ఫోర్స్‌లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** రైతులు దేశానికి వెన్నముకలాంటి వారని, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు, వ్యవసాయ భూముల క్షేత్ర పర్యాటనకి,వెళ్లి పలు విషయాలను నేర్చుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి,నరేందర్ రెడ్డి మాట్లాడారు. రైతులు పండించే పంటలతోనే దేశాభివృద్ధి సాధ్యమ వుతుందని అన్నారు. దేశ ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉండాలంటే రైతుల పాత్ర కీలకమని తెలిపారు. రైతులు విభిన్న పంటల పండించి, దేశ ఆదాయన్ని రెట్టింపు చేయడమే కాకుండా, ఆర్థిక వనురులను పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. రైతే రాజు అన్నట్టుగా దేశంలో రైతులకు ప్రాధాన్యం ఇస్తేనే, దేశం మనుగడ సాధిస్తుందనీ,అభివృద్ధి బాటలో పయనిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.రైతులు చేసే కష్టం వెలకట్టలేనిదని అన్నారు. రైతులు





అవలంబించే విధివిధానాలు చాలా ఆమోద్యకరంగా ఉంటాయని తెలిపారు. అంతర్జాతీయ సంస్థలు సైతం, రైతులను విశిష్ట అతిధులుగా చూస్తారని చెప్పారు. వ్యవసాయమే ఊపిరిగా కార్యకలాపాలను క్రమం తప్పకుండా అమలు చేసే రైతులను సన్మానించాలని ఆకాంక్షించారు.రైతులు పంటలు పండించే ప్రక్రియలో ఎదురయ్యేటువంటి పలు సమస్యలను విద్యార్థులకు తెలియజేయడం కోసం,7వ తరగతి విద్యార్థులను కొత్తపల్లి పరిసరా ప్రాంతల్లోని వ్యవసాయ భూముల సందర్శనకు తీసుకెళ్ళి,వారు చేసే పలు పనులను ప్రత్యక్షంగా చూపించినట్లు వెల్లడించారు. రైతుల పంటలు పండించే విధానాలను,పంట అనంతరం తీసుకునే భద్రత చర్యల గురించి అవగాహన విద్యార్థులకు కల్పించినట్లు తెలిపారు.రైతు దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు రైతులకు మిఠాయిలను అందజేసి, శుభకాంక్షలు తెలియజేశారు.రైతు దినోత్సవ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌యూలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటీ (ఎస్‌యూ) కరీంనగర్‌లో సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన సదస్సును, శుక్రవారం నిర్వహించినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ మల్లేష్ సంకసాల పేర్కొన్నారు.కరీంనగర్ ఎస్‌యూలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనెజ్‌మెంట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రాజ్యాంగ పరంగా అందరికి రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని శంకర్ నాయక్ అన్నారు. విద్యార్థులు వారి లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. దేశంలో 50 శాతం ఉన్న యువత వారి లక్ష్యాయాలను చేరుకోలేక పోతున్నారని అసహనం వ్యక్తం చేశారు.సమాచార హక్కు చట్టం సామన్యుడి చేతికి వజ్ర ఆయుధమని అన్నారు.కావల్సిన సమాచారాన్ని ఈ చట్టం ద్వారా పొందవచ్చుని తెలిపారు. సెక్షన్6(1)ప్రకారం కావల్సిన సమాచారాన్ని దరఖాస్తు ద్వారా పొందవచ్చని,సెక్షన్7(1) మేరకు 30 రోజుల్లో సమాచారాన్ని సంబంధిత వ్యక్తులు అందజేస్తారని పేర్కొన్నారు.30 రోజుల్లో సమాచారం ఇవ్వకపోతే దరఖాస్తు దారుడు రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయిస్తే,సమాచారం ఇప్పించడం జరుగుతుందన్నారు. సెక్షన్4(1) (బి)ప్రకారం సమాచారాన్ని ప్రతి ప్రభుత్వ కార్యాలయం,దరఖాస్తు దారులకు అందించాల్సి ఉంటుందన్నారు. సెక్షన్8(1) (జె)ప్రకారం వ్యక్తిగత సమాచారం వెల్లడించకూడదని, సెక్షన్8(1)(జె)(2)ప్రకారం వ్యక్తిగత సమాచార విషయంలో ప్రజా ప్రయోజనం ఉంటే






తప్పకుండా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు.దేశ భద్రత పరమైన సమాచారాన్ని,సమాచార హక్కు చట్టం 2005ద్వారా పొందే అధికారం లేదని,పరికరాల కొనుగోలు,లావదేవీల్లో జరిగిన అవినీతికి సంబంధించిన సమాచారం పొందవచ్చని తెలిపారు.సమాచార హక్కు చట్టాన్ని ఎవరు దుర్వినియోగం చేయకూడదని అన్నారు.అనంతరం ఉపకులపతి మల్లేశ్ మాట్లాడుతూ, గుగులోత్ శంకర్ నాయక్ గతంలో తన స్టూడెంట్ అని తెలిపారు. రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా నియమింపబడి యూనివర్సిటీకి శంకర్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరు కావల్సిన సమాచారన్ని పొందడానికి వీలవుతుందని పేర్కొన్నారు.ఈ చట్టం రాకముందు ఎన్నో ఇబ్బందులు ఉండేవని తెలిపారు.కాని సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేసే వ్యక్తులు, శక్తులు సమాజంలో తయరయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.నిజంగా అవసరం నిమిత్తం సమాచార పొందే వ్యక్తులు కరువయ్యారని, కేవలం బ్లాక్‌మెయిల్ కోసమే కొంత మంది ఈ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ఈ అవగాహన సదస్సులో రిజిస్ట్రార్ ఎమ్.వరప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీరంగ ప్రసాద్,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు కుమ్ముకొస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలి**

**- దేశానికి అన్నం పెట్టే రైతులకు అన్యాయమా..? - ఎమ్మెల్యే దాసరి,జడ్పీచైర్మన్ పుట్ట**

**పెద్దపల్లి,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేఖ విధానాలపై రైతులు,సామాన్య ప్రజలు,పోరాడాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ జిల్లా కలెక్టర్ సంగీత సత్యానారాయణ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్లాల నిర్మాణం పూర్తయ్యాక,వ్యవసాయ కల్లాలకు ఉపాధి హామీ నిధులు ఇవ్వమనడం సరికాదని,వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టం చేసేలా కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేఖిస్తుందన్నారు. రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కల్లాలు వ్యవసాయంలో భాగం కాదని వక్రభాష్యాలు చెప్పి రైతన్నలను,వ్యవసాయ కూలీల పొట్ట కొడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం రైతన్నల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రం అవలంభిస్తున్న రైతు,వ్యవసాయ కూలీల వ్యతిరేఖ విధానాలను నిరసనగా రైతుల పక్షాన పోరాడుతున్నామన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ,రైతాంగానికి,సామాన్య ప్రజానికి తీవ్ర నష్టం చేసే నిర్ణయాలను తీసుకుంటుందన్నారు. పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వ్యవహరిస్తూ తెలంగాణపై వివక్ష చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద నిర్మించిన కల్లాలకు నిధులు ఇవ్వకుండా మోకాలడ్డుతుందన్నారు.రైతన్నలు ఆర్థికంగా బలోపేతం కావాలని సీయం కేసీఆర్ ఎన్నోరైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశంలోనే అతిపెద్దదైన వ్యవసాయాన్ని రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకునేలా కేంద్రానికి ఒక విధానమే లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు, ఎంపీపీలు,జడ్పిటిసిలు,మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్, ఎఎంసీ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్‌లు, గ్రామ కో ఆర్డినేటర్‌లు, సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, కౌన్సిలర్‌లు, పట్టణాధ్యక్షులు, ఉపసర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువకులతో పాటు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రగతి పథంలో దూసుకుపోతున్న సింగరేణి

**- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ - ఘనంగా ఆవిర్భావ వేడుకలు**





**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ మార్గ నిర్దేశంలో సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ ప్రణాళిక బద్ధమైన నిర్ణయాలతో సింగరేణి ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యైటింక్లయిన్‌కాలనీలోని అబ్దుల్ కలాం స్టేడియంలో ఆర్జీ 2 ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా జిఎం ఎ.మనోహర్ హాజరయ్యారు. ముందుగా ఆయన సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఏడాదికేడాది ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకుంటూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి జరుపుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. అంతేగాకుండా కార్మికులు, వారి కుటుంబాలు, పరిసర, ప్రభావిత గ్రామాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. కార్మికుల పిల్లలు, పరిసర, ప్రభావిత, నిర్వాసిత ప్రాంతాల యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలను చేపడుతుందని అన్నారు. ఉద్యోగులు ఇదే స్ఫూర్తితో కొనసాగుతున్న సింగరేణి పురోభివృద్ధికి మరింత పాటు పడాలని పిలుపునిచ్చారు. అనంతరం సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ఉద్యోగులకు ఈ సందర్భంగా సన్మానాలు చేపట్టారు. వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు జి.మోహన్ రెడ్డి, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్సనల్ మెనేజర్ అనిల్ కుమార్, ఎంఆర్ఎస్ సూపరింటెండెంట్ మాధవ రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఇతర అధికారులు మండల శ్రీనివాస్, వేణుగోపాల్, వంశీధర్, ఓంకారి బాబు, సురేందర్, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిసియల్స్,ఆర్జిత సెలవుల ఉత్తర్వులు ఇప్పించాలి

**- డిఈవోకు ఆర్‌యుపిపిటి జగిత్యాల జిల్లా శాఖ వినతి**



**జగిత్యాల,ప్రభాతవార్త :** దసరా సెలవుల్లో తేది.26/09/2022 నుండి తేది 30/09/2022 మధ్యలో 05 రోజులు సిబియస్ఎస్ శిక్షణ పొందిన జగిత్యాల జిల్లా పరిధిలోని ఉపాధ్యాయులకు అర్హత కలిగిన 5 రోజుల సిసియల్స్ మంజూరు ఉత్తర్వులు ఇప్పించాలని,ఈ సంవత్సరం వేసవి సెలవుల్లో పదవ తరగతి,ఇంటర్ వార్షిక పరీక్షల విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, ఇతర విద్యాశాఖ సిబ్బందికి దామాషా ప్రకారం ఆర్జిత సెలవులను ఫ్రిజర్వ్ చేయడానికై ఈయల్స్ ఉత్తర్వులను ఇప్పించాలని కోరుతూ జిల్లా శాఖ అధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన వినతిపత్రం సమర్పించినట్లు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దండె రాజేంధర్, వేల్పుల స్వామి యాదవ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటుకం నరేంధర్, సంద రాజేంధర్, నేరెళ్ల శ్రీకాంత్, రాజేశం, భరత్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా వస్తున్న.. నన్ను ఆశీర్వదించండి..

**- బిఆర్ఎస్ సెస్ డైరెక్టర్ అభ్యర్థి చిక్కాల రామారావు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
మీ బిడ్డగా వస్తున్న...నన్ను ఆశీర్వదించండి అంటూ తంగళపల్లి మండల బీఆర్ఎస్ డైరెక్టర్ అభ్యర్థి చిక్కాల రామారావు శుక్రవారం మండల కేంద్రంలో, మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ తంగళపల్లి మండలం నుండి సెస్ డైరెక్టర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, నిండు మనసుతో నన్ను ఆశీర్వదించి, సెస్ డైరెక్టర్గా గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్నానని అన్నారు. ఇదివరకే ఒకసారి సెస్ డైరెక్టర్గా గెలిచి, సెస్ చైర్మన్ అయిన తర్వాత మండలంలో, జిల్లాలో కరెంటు సమస్యలు చాలా వరకు తీర్చానని అన్నారు. రైతులకు వ్యవసాయానికి సంబంధించి కరెంటు సమస్యలు తీర్చడానికి, ప్రతిరెండు గ్రామాలను కలిపి, నూతన సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాని ద్వారా మండలంలోని రైతాంగానికి, ప్రజలకు సరిపడా నాణ్యమైన కరెంటును ఇప్పటికీ కూడా అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో, సెస్ డైరెక్టర్గా పోటీ చేస్తున్నానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నన్ను మరొక్కసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సెస్ వినియోగదారులను వేడుకున్నారు. సెస్ డైరెక్టర్గా గెలిస్తే తంగళపల్లి మండలం నుండి సెస్ చైర్మన్ అయ్యే అవకాశం మనకే ఉంటుందని తద్వారా మండలంలో కరెంటుకు సంబంధించి, ఎటువంటి సమస్యలనైనా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని వినియోగదారులకు సూచించారు. వ్యవసాయానికి, చేనేత రంగానికి 24 గంటల కరెంటు ఇస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. కరెంటు పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా, కరెంటు సమస్యలు తెలిసినవాడిగా నాకు ఒక్క అవకాశం కల్పిస్తే, మండలంలో, జిల్లాలో కరెంటు సమస్యలు లేకుండా చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా, మీ ముందుకు వస్తున్నానని, మండలంలోని నా అక్క చెల్లెలు, అన్నదమ్ములు అందరూ నన్ను ఆశీర్వదించి, మంత్రి కేటీఆర్ పేరు నిలబెట్టాలని సెస్ వినియోగదారులను అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, స్థానిక ఎంపిటిసి కోడి అంతయ్య, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, క్యారం జగత్, ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్, తంగళపల్లి ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీపీఐ మండల నాయకులు సోమ నాగరాజు, మహిళా నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభతో తెరాసకు వణుకు

**- టిడిపి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి పులి రాంబాబుగౌడ్**



**వేములవాడ, ప్రభాతవార్త :**
ఖమ్మం సభతో తెరాస పార్టీలో వణుకు మొదలైందని టిడిపి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి పులి రాంబాబుగౌడ్ అన్నారు. శుక్రవారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి హరీష్‌రావును ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరిది సవితి ప్రేమో మరికొన్ని రోజుల్లో తెలంగాణ మొత్తం తెలుస్తుందన్నారు. మీకు మీ కుటుంబానికి అవసరం ఉన్నంతవరకు టిఆర్ఎస్ అవసరం తీరాక బిఆర్ఎస్ అని, అలాగే దళితుడు సీఎం అని అవసరం తీరాక కేసీఆర్ సీఎం అయ్యారని విమర్శించారు. అదేవిధంగా అవసరం ఉన్నప్పుడు టిఆర్ఎస్ ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని అవసరం తీరాక కాంగ్రెస్ అంటే ఎవర్రా అంటూ మాట్లాడడం, డబుల్ బెడ్‌రూంలు ఇస్తామని హామీ ఇచ్చి అవసరం తీరాక మేము చెప్పలే అనడం సరికాదన్నారు. తెలుగు వాడు ఎక్కడున్నా తల ఎత్తుకొని ఉండాలని సైబరాబాద్, ఔటర్ రింగ్ రోడ్, ఇంటర్నేషనల్ విమానాశ్రయం, శిల్ప కళావేదిక, స్టేడియంలు, పార్కులు, ఈ సేవ, చదువుకునే పిల్లలకు మధ్యాహ్న భోజనం, ఇంజనీరింగ్ కాలేజీలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో ఆయన పెంచిన చెట్ల నుండి వస్తున్నఆ పండ్లను తింటూ వారినే విమర్శిస్తే తెలుగు గడ్డపై పుట్టిన ఎవరూ ఊరుకోరు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ అధ్యక్షులు ముప్పిడి శ్రీధర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముంజ ఉమేందర్‌గౌడ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నందిపేట రమణ యాదవ్, బిసి సెల్ కార్యదర్శులు గిన్నె రవి, వలీ మహమ్మద్, వేములవాడ మండల అధ్యక్షుడు రామస్వామిగౌడ్, చింతల రమేశ్, చంద్రగిరి ప్రవీణ్ పాల్గొన్నారు.

# బ్రష్ గుర్తుకు ఓటువేసి సెస్ డైరెక్టర్గా గెలిపించండి

**- సెస్ డైరెక్టర్ అభ్యర్థి శ్రీధర్‌రావు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని ఒగలాపూర్ గ్రామంలో బిజెపి నాయకులు గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థిని ఆశీర్వదించి సెస్ డైరెక్టర్గా గెలిపించాలని ఓటర్లను కోరారు. బిజెపిని ఆదరించాలని సెస్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సురువు వెంకట్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సందవేణి రాజు యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దుబ్బాక వినూత్న ప్రచారం...

**- జీపు జెండాలతో ప్రచారం**

**- బీఆర్ఎస్ సెస్ డైరెక్టర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని జీప్‌కు జెండాలతో ప్రదర్శన**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
సెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సామాజిక కార్యకర్త దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల టౌన్‌లో మరియు తంగళపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని జీపు మీద జెండాలతో ప్రచారం నిర్వహించారు. మంత్రి కేటి ఆర్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి మంత్రి కేటీఆర్‌కు కానుక ఇద్దామని దుబ్బాక వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీని ఆద రించి, సెస్ డైరెక్టర్ అభ్యర్థులను గెలిపించాలని దుబ్బాక పిలుపునిచ్చారు.




## పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు సెస్ ఎన్నికల అధికారులు తెలిపారు. తంగళపల్లి మండల పరిధిలోని మొత్తం 6703 సెస్ ఓట్లకు గాను, మండలంలో మొత్తం 18 పోలింగ్ స్టేషన్లను కలుపుకొని, 21 పోలింగ్ బూత్‌లను సిద్ధం చేసినట్లు అలాగే మండలంలో ఈ ఎన్నికలకు సంబంధించి సూపర్ వైజర్లుగా తంగళపల్లి తహసీల్దార్ పి.సదానందం, తంగళపల్లి ఎంపిడివో పి.లచ్చాలులు వ్యవహరిస్తారని సెస్ ఎన్నికల అధికారులు తెలిపారు.

## స్వచ్ఛంద సంస్థ ముసుగులో అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యే



**- సెస్ మాజీ చైర్మన్ అల్లాడి**

**చందుర్తి, ప్రభాతవార్త :** సేవ్స్ స్వచ్ఛంద సంస్థ పేరిట ఎమ్మెల్యే రమేష్‌బాబు అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని సెస్ మాజీ చైర్మన్, బిజెపి చందుర్తి మండల డైరెక్టర్ అభ్యర్థి అల్లాడి రమేష్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా చందుర్తి డైరెక్టర్గా పనిచేసే విద్యుత్ సమస్యలను పరిష్కరించానని అన్నారు. తాను అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని ఎమ్మెల్యే ఆరోపించడం ఎంతవరకు సమంజసమన్నారు. సేవ్స్ పేరిట వేములవాడలో 11 ఎకరాల స్థలం ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి జాడలేదని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే విలాసవంతమైన జీవితం జర్మనీలో గడుపుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెస్ ఎన్నికలు జరుగుతున్నప్పుడు కూడా జర్మనీ వెళ్లడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడం కాదా అని ఆరోపించారు. 20 సంవత్సరాల క్రితం రుద్రంగిలో ప్రభుత్వ ఆసుపత్రికి భూమి పూజ చేసి మరిచింది వాస్తవం కాదా... రుద్రంగిలో డబుల్ బెడ్‌రూంలకు భూమిపూజ చేసి మరిచింది వాస్తవం కాదా... వేములవాడ ఆలయ అభివృద్ధికి ఏటా 100 కోట్లు ఇస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాకేష్, ఉపసర్పంచ్ సిర్రం తిరుపతి, నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే దుష్ప్రచారం...

**- భారీ మెజారిటీతో గెలుపు ఖాయం**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనకయ్య**



**చందుర్తి, ప్రభాతవార్త :**
ఓటమి భయంతో అధికార టిఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీలో తనపై తప్పు డు ప్రచారం చేస్తున్నారని ఆరు నూరైనా వినియోగదారుల ఆశీస్సులతో చందుర్తి సెస్ డైరెక్టర్గా భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ సెస్ డైరెక్టర్ అభ్యర్థి ఏనుగుల కనకయ్య అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ డైరెక్టర్గా నాపై గెలిచే దమ్ములేక నాపై పోటీలు ఉన్నటువంటి బిజెపి అభ్యర్థి, టిఆర్ఎస్ అభ్యర్థి తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారి మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దన్నారు. ప్రభుత్వంతో పోరాడి భాగస్వామ్య బద్ధంగా ఎన్నికలను తీసుకువచ్చిన నాపై దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో డైరెక్టర్గా ఉండి అనేక రకాల అవినీతికి పాల్పడినట్లు సాక్షాత్తూ మీ పార్టీ శాసన సభ్యులు దానిని బయటపెడతానని చెప్పగానే భయపడి బిజెపి పార్టీలో చేరి మీరు నాపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులందరూ గమనిస్తున్నా రన్నారు. నేడు జరిగే ఎన్నికల్లో నాపై విశ్వాసం ఉంచి ప్రతిఒక్క వినియోగదారుడు బ్యాట్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచార పర్వం...

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
జిల్లాలో జరుగుతున్న సెస్ ఎన్నికలలో భాగంగా, గత ఆరు రోజులుగా మండలంలో జరుగుతున్న వివిధ రాజకీయ పార్టీలు బలపరిచిన సెస్ అభ్యర్థుల ప్రచారం శుక్రవారంతో ముగిసిపోయింది. ఇందులో భాగంగా, మండలం నుండి సెస్ డైరెక్టర్గా పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారాన్ని మైక్ సెట్ల ద్వారా, ర్యాలీతో ప్రచారాన్ని హోరెత్తించారు. మీ ఓటు మాకే వేయాలంటూ, ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. మరి ఓటర్లు ఏ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తారో మరో మూడు రోజుల వరకు వేచి చూడక తప్పదు మరి.

## ఈ నెల 29న మండల సర్వసభ్య సమావేశం

**రుద్రంగి, ప్రభాతవార్త :**
ఈ నెల 29వ తేదీన రుద్రంగి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు ఎంపిడివో శంకర్ నాయక్ తెలిపారు. ఎంపీపీ గంగం స్వరూపారాణి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడం కేసీఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి**

వీణవంక, ప్రభాత వార్త:

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని రెడ్డిపల్లి, చల్లూరు మత్స్యకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉచిత చేప పిల్లలు రాగా శుక్రవారం ఎమ్మెల్సీ ముఖ్య అతిధిగా హాజరై చేప పిల్లలను చెరువుల్లో పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలకు పెద్దపీట వేసినా సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా ముదిరాజుల కుటుంబాలను ఆర్థికంగా



ఆదుకోవడం కోసమే ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం చాలా అదృష్టం అని అన్నారు. ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిన సిఎం కేసీఆర్‌ను గుర్తించుకోవాలన్నారు. కాగా బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో గల లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి హాజరై దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు నీల కుమార్, పోతుల నర్సయ్య, జ్యోతి రమేష్, ఎనగంటి విజయ శ్రీనివాస్, ఎంపిటిసిలు ఒడ్డేపల్లి లక్ష్మి భూమయ్య, సవిత మల్లయ్య, విండో డైరెక్టర్ కావ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ భాను చందర్‌తో పాటు మత్స్యకారులు మోటం రాజు, సంపత్, సారయ్య, ఒనయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంట రైతుబంధుకు ధరఖాస్తు చేసుకోండి

మల్యాల, ప్రభాత వార్త:

ఈనెల 20వరకు రైతులు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు ఆన్‌లైన్ ధరణిలో తహశీల్ధార్ డిజిటల్ సైన్ (డిఎస్) అయిన వారు, ఇంత వరకు ఒక్కసారి కూడా రైతు బంధు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే వెంటనే ఈ యాసంగి పంట సీజన్ రైతు బంధు సహాయం పొందుటకు ధరఖాస్తు చేసుకోవాలని, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ కోరారు. గతంలో ధరఖాస్తు చేసుకుని బ్యాంక్ పాస్‌బుక్ ఇచ్చి రైతు బంధు సహాయం పొందిన వారు తిరిగి ధరఖాస్తు చేసుకోనవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈనెల డిసెంబర్ 20 వరకు రెవెన్యూ శాఖ వారి ధరణి నుండి వచ్చిన సమాచారం ప్రకారం యాసంగి 2023 సీజన్‌కు రైతుబంధు వ్యవసాయ శాఖ అందజేస్తుందని ఆయన వివరించారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మొత్తం పట్టాదారులు 2 లక్షల 31151 మంది ఉన్నారని ఇందులో వానాకాలం రైతుబంధు పట్టాదారుల సంఖ్య 213296 మంది కాగా ఇటీవల కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన వారు 6468 మంది ఉన్నారని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. కాగా జిల్లా వ్యాప్తంగా పాత బుక్ వివరాలు ఇవ్వని వారు 766 మంది ఉన్నారని, ప్రస్తుతం యాసంగి సీజన్ రైతుబంధు సహాయం పొందేవారు వెంటనే తమ ధరఖాస్తు ఫారంలో భూమి పాస్‌బుక్కు జిరాక్స్ లేదా ఎమ్మార్వో జారీ చేసిన డిజిటల్ సంతకం డిఎస్ పేపర్ రైతు ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్‌లను సంబంధిత ఏఈఓలకు అందజేయాలని ఆయన కోరారు.

## రైతులు వ్యవసాయంలో ఆధునిక సాగు పద్దతులు అవలంభించాలి

**- మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



రైతులు వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు అవలంభించాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు అన్నారు. శుక్రవారం కిసాన్ దివాస్ సందర్భంగా రైతు వేదిక మడిపల్లిలో కెవికె శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు మాట్లాడుతూ.... రైతులు పురాతన పద్ధతులలో కాకుండా ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. కెవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్తలు ప్రశాంతి, మహేష్ మాట్లాడుతూ... నూనె గింజలకు సంబంధించిన విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. యాసంగి సాగులో డ్రమ్ సీడర్ సాగుపై, యాసంగి సాగులో చెపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. ఉద్యానవన అధికారి ఐలయ్య ఫాం ఆయిల్ తోటల సాగు దాని అవశ్యకత గురించి మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీకి వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో తోటల సాగు గురంచి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాంప్రసాద్, ఉప సర్పంచ్ పోశిని సత్యం, గ్రామ రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ గుర్రాల రాజిరెడ్డి, ఎఫ్‌పిఓ - సీఈవో లోహియా, కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్ వేణు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మహాధర్నాకు తరలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు మహాధర్నా కార్యక్రమంకు తిమ్మాపూర్ మండలం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు తరిలారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, జిల్లా ఎస్సి, ఎస్టి అట్రాసిటి కమిటి మెంబర్ ఎల్కు ఆంజనేయులు, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి. తాజుద్దీన్, మాజీ సర్పంచ్ గట్టు శ్రీనివాస్, నాయకులు ఖమ్మం కృష్ణ, పారునంది జలపతి, కొమ్ము సంపత్, అసోద శ్రీనివాస్, కిన్నెర సతీష్, బిల్ల కోటేశ్వర్, అసంపల్లి అశోక్, సముద్రాల మల్లేష్, ఎల్కపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని చీమకుర్తి చంద్రశేఖర్ అనే యువకుడు గత అక్టోబర్ 12న ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా తోటి మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు 1998 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి స్నేహితులు కలిసి ఆర్థిక సహాయం అందజేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు శుక్రవారం శేఖర్‌కు చెందిన ఇద్దరు చిన్నారుల పేరిట స్నేహితులందరూ కలిసి రూ. 70వేల రూపాయలను పోగుచేసి ఆర్థిక సహాయాన్ని బ్యాంక్ డిపాజిట్ చేసి అట్టి ఫిక్స్డ్ బ్యాంక్ డిపాజిట్ పత్రాన్ని అతని భార్య పద్మ ఇంటికి వెళ్ళి అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించిన జమ్మికుంట బిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను జమ్మికుంట బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం కరీంనగర్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్, పంజాల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఆడిషనల్ జడ్జీ

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని శుక్రవారం కరీంనగర్ కోర్టు రెండవ అదనపు జడ్జీ హేమలత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రితీలో స్వాగతం పలికి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## బొమ్మల గుడిలో నిత్య అన్నదానానికి విశేష స్పందన

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బొమ్మల గుడి (శివాలయం)లో గల



11 రోజులుగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించగా విశేష స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమం నేటి వరకు ఏ ఆటంకాలు లేకుండా నిరుపేద ప్రజలకు, యాచకులు, ప్రజలకు నిత్య అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆకుల నివాస్ పటేల్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో భాగస్వామి అయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు గందె రఘు, ఆరెల్లి శ్రీనివాస్, సతీష్, చంద్రమౌళి, బచ్చు శివన్న, ఆకుల రాజేందర్, చిదురాల శ్రీనివాస్, యంసాని సురేష్, నందం, కొల్లూరి కుమార్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఘన స్వాగతం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చారు. రోడ్డు మార్గంలో



రాజీవ్ రహదారి మీదుగా కరీంనగర్‌కు వెళ్తున్న ఆయనకు మండల కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయం వద్ద డిప్యూటి కమీషనర్, గ్రూప్ - 1 అధికారుల సంఘం అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో టిజీవో, టిఎన్‌జీవో సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు మారం జగదీష్, శ్రీనివాస్ రెడ్డి, టిజీవో జిల్లా శ్రీనివాస్ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలపై దృష్టి సారించాలి

మల్యాల, ప్రభాత వార్త:

పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు క్రమశిక్షణతో పాటు పట్టుదలతో విద్యను అభ్యసించాలని మల్యాల మండలం విద్యాధికారి అయిత శ్రీనివాస్ అన్నారు. మల్యాల మండల కేంద్రంలో స్థానిక సాయి శ్రీ శ్రీనివాస విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాథ్స్‌పై పట్టు సాధించాలని అన్నారు. విద్యార్థులు రూపొందించిన పలు రకాల ప్రాజెక్టులు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సాయి శ్రీ విద్యాలయం కరస్పాండెంట్ విశ్వనాథ్, దయా, నందుతో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నుముక

## -జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సేంద్రియ ఎరువులతో పంట సాగు చేస్తూ అధిక దిగుబడుల బాట పట్టాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని కిసాన్ మిత్ర, కిసాన్ యూత్ ఆధ్వర్యంలో కిసాస్ దివస్ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య మాట్లాడారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ పంట మార్పిడి చేస్తూ అధిక దిగుబడులను పొందవచ్చన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి, ఏఓ మహేందర్, ఏఈఓలు సరిత, శ్రావ్య, వీడీసీ అధ్యక్షులు ఆసం రవి, కిసాన్ యూత్ అధ్యక్షులు ఎలుగు ఆనంద్, సాకినాపూర్ మహారాష్ట్ర బ్యాంకు అధికారులు శ్రీకాంత్, స్వామి, చైర్మన్ గంగన్న, యూత్ అధ్యక్షులు అభిరామ్‌రెడ్డి, బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్, సొసైటీ సీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శౌర్య దివస్ వేడుకలను విజయవంతం చేయండి

## - సభ స్థలం పరిశీలన

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



జనవరి 1న జరిగే శౌర్య దివస్ వేడుకలను జయప్రదం చేయాలని మాహర్ బెటాలియన్ జిల్లా అధ్యక్షుడు వాఘ్మారే శైలేందర్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని సభ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ అధ్యక్షుడు పరత్యాగ్ దత్తు, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సర్కాలే శివాజీ, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ, ఉత్తం, బహుజన సంఘం నాయకులు మోరే దీలిప్, నాగరాజ్, కిరణ్, జితేందర్, శిలానంద్, రాజేందర్, అతిష్, రాజవర్ధన్, విజయ్, రజినీకాంత్, భారత్, యోగేష్ పాల్గొన్నారు.

# ఆయా వార్డుల్లో పార్కులను ఏర్పాటు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణ ప్రజలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఆయా వార్డుల్లో పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. స్థానిక భుక్తాపూర్ వార్డు పరిధిలో 30లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన పార్కును శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా పార్కు అభివృద్ధి పనులను స్థానిక బండారి సతీష్‌తో పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్ లక్ష్మణ్, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, ఎండీ రఫీక్, సానిటరీ ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.

# ధ్యాన మహా చక్రదంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## -సీనియర్ పిరమిడ్ మాస్టర్ మహేందర్ యాదవ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని కడ్తాల్లో నిర్వహిస్తున్న ధ్యాన మహా చక్రంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ మహేందర్ యాదవ్ కోరారు. మండల కేంద్రంలోని పూలాజీ బాబా ధ్యాన మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మర్షి పితామహ పత్రీజి మహా క్షేత్రంలో ఈనెల 21 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ధ్యాన మహా చక్రంలో వివిధ రాష్ట్రతో పాటు వివిధ దేశాల నుంచి ఎందరో మంది ధ్యాన గురువులు వస్తున్నారన్నారు. లక్షల మందితో నిర్వహించే ధ్యాస మహా చక్రంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. అనంతరం తలమడుగు ధ్యాస మందిరానికి సత్రం జీలు, ఇతర వస్తువులను అందజేశారు. ఇందులో సీనియర్ పీరమిడ్ మాస్టర్ వెంకట్, ధ్యాన మందిరి కమిటీ అధ్యక్షులు కాటిపల్లి సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నిలగిరి అశోక్, రైతుబంధు జిల్లా డైరెక్టర్ సునీతారెడ్డి, ధ్యాన మందిరి కమిటీ సభ్యులు రాకేష్, కేశవ్, నారాయణ, పొచ్చన్న, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లిలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని జడ్పీటీసీ పుష్పలతతో పాటు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిడాం భీంరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రమైన ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారని తెలిపారు. ఇంద్రవెల్లిలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# మహారాష్ట్రలో ఎమ్మెల్యే జోగురామన్న ప్రచారం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జాతీయ పార్టీగా ఎదిగిన బీఆర్ఎస్ పార్టీకి మహారాష్ట్రలో విశేషమైన ఆదరణ లభిస్తోంది. మహారాష్ట్రపై పార్టీ అధిష్టానం సైతం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో జనవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాందేడ్‌లో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే జోగురామన్న మహారాష్ట్రలోని రాజురా నియోజక వర్గంలో పర్యటించి స్థానిక నేతలతో సమావేశమయ్యారు. రాజురా స్వతంత్ర భారత పక్ష పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వామన్‌రావు శతవ్‌తో పలు సుదీర్ఘంగా చర్చించారు. రాజురా మాజీ ఎమ్మెల్యే వామన్‌రావు శతవ్ మాట్లాడుతూ తెలంగాణలో సమర్ధవంతమైన పాలన అందిస్తున్న బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

ఆదిలాబాద్ వార్త



# పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసి, లేబర్ గది, న్యూట్రిషన్ కిట్టు స్టోర్ గది పరిశీలించారు. అనంతరం బేల మండల సైద్‌పూర్ గ్రామంలోని పల్లె దవాఖాన, చౌప్రాల భవన పనుల పురోగతిని పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ శ్రీధర్ మీటపల్లివార్, డీఎంఓ డాక్టర్ కృతి, పీఓఎస్‌డీఓతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి జంగు లింగు దీక్షల స్వీకరణ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసుల ఆరాధ్య దైవం జంగు బాయి దీక్షలు శనివారం నుంచి స్వీకరిస్తున్నట్లు జంగు లింగు ఘన్ సంస్థాన్ నిర్వహణ కమిటీ కినక రాజేశ్వర్ (వాల్గొండ) తెలిపారు. ఈసందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ శనివారం నుంచి దీక్ష భూమి, జంగావ్, జైనూర్ మండలంలోని కిషన్‌రావు మహరాజ్‌ల చేత యజ్ఞం చేసి దీక్ష కార్యక్రమం చేపడతామన్నారు. పుష్య మాసంలో ఆదివాసులు చాలా పవిత్రంగా నియమనిష్టలతో ఉంటామన్నారు. ఈసమావేశంలో మడావి శేశ్నరాయన్, మడావి లచ్చు, పెందూర్ భీమ్‌రావు, పెందూర్ తుకారాం ఉన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

నేరడిగొండ, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ నేరడిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రైతు దినోత్సవాన్ని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఘనంగా సన్మానించారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగిందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ నేరడిగొండ మండల శాఖ తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు సోలంకి ప్రశాంత్, సాబ్లే సంతోష్‌సింగ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కపల్లి రాములు, పట్టణ అధ్యక్షుడు రాథోడ్ రాజశేఖర్, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బాక్రే శేఖర్, అశోక్ పాల్గొన్నారు.

# త్వరలోనే దేశానికి బీజేపీ పీడ విరగడ

**- నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి అల్లోల ఆధ్వర్యంలో రైతుల ధర్నా**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

త్వరలోనే దేశానికి బీజేపీ పీడ విరగడ అవుతుందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో రైతులు, టీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం రోజు ధర్నా నిర్వహించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ దేశంలోని వివిధ పార్టీలతో కలిసి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతులపై కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, రేఖాశ్యామ్ నాయక్, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి, రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదు, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం



మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. కల్లాల నిర్మాణాలకు ఉపాధిహామీ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారకు. అనంతరం రైతులతో కలిసి ఎమ్మెల్యేలు, గులాభీ శ్రేణులు అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ఉపాధిహామీ నిధులతో తెలంగాణ రైతుల కోసం కల్లాలు నిర్మించుకుంటే మోదీ ప్రభుత్వానికి కడుపుమంటగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేపల ఆరబోతకు కల్లాల నిర్మాణం చేసుకుంటే ఉపాధి హామీ నిధులు ఇస్తూ మన తెలంగాణ రైతులు పంట ఆరబెట్టేందుకు నిర్మించుకున్న కల్లాలకు నిధులు ఇవ్వమనడం తెలంగాణ పట్ల కేంద్రం వివక్షకు ఇది నిదర్శనమని అన్నారు. నిర్లక్ష్యం చేస్తూ రైతన్నల కడుపుకొడుతుందని మండిపడ్డారు. నిర్మల్ జిల్లాలో రూ.12 కోట్లతఓ 19 వేల కల్లాలను నిర్మించుకున్నారని, ఇప్పుడు వాటికి నిధులు ఇవ్వమంటే రైతులు ఇప్పుడు ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. వ్యవసాయ కల్లాల నిర్మాణం పూర్తి అయ్యాక రైతులకు ఉపాధిహామీ నిధులు ఇవ్వమనడం సరికాదని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ఇకనైనా రైతు వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు.

## నిర్మల్ వార్త

# ఎంఓఎం పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



మన ఊరు.. మనబడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో నూతనంగా నిర్వహిస్తున్న పాఠశాల అదనపు గదుల పనులను పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. మండల అధికారులు విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు కల్పించే విధంగా చూస్తూ చూడాలని కోరారు. కలెక్టర్‌తో పాటు సర్పంచ్ మోహితీ ప్రభ దేవరావు, జిల్లా విద్యాధికారి ప్రణీత, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీఓ రామాకాంత్, ఎంఈఓ నారాయణ, పంచాయతీ మాజర్, సీసీ రాజేశ్వర్, పంచాయతీ సెక్రటరీ నర్సిములు పాల్గొన్నారు.

# రిజర్వ్ పారెస్ట్ నుంచి గ్రామాల తరలింపులో గ్రామస్థులకు వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ**

*నిర్మల్ , ప్రభాతవార్త :*



కవ్వాల్ టైగర్ రిజర్వ్ పారెస్ట్ నుంచి గ్రామాల తరలింపు ప్రక్రియ మొదటిసారిగా కాగా గ్రామస్థులకు అన్ని మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో గల నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని మైసంపేట, రాంపూర్ రెండు గ్రామాల తరలింపులో భాగంగా కడెం మండలంలోని కొత్తమద్దిపడగ గ్రామ సమీపంలో పునరావాస స్థలంలో మైసంపేట, రాంపూర్ గ్రామస్థులకు పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. పునరావాస నిర్వాసితులు 142 మందిలో 94 మంది ఇండ్లు, 2 ఎకరాల 30 గుంటల సాగుభూమి ఎంచుకోగా, 48 మంది 15 లక్షల రూపాయల ప్యాకేజీనఇ ఎంచుకోగా గత అక్టోబర్‌లో ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఇంటి స్థలాల పత్రాలు, చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా పునరావాసం కల్పించిన నిర్వాసితులకు మౌళిక వసతులు కల్పించేందుకు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ రాంబాబులతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పునరావాస గ్రామస్థులకు నూతన గ్రామాలలో ఇళ్లతోపాటు అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సత్వరమే చర్యలు చేపట్టాలని అన్నారు. ఇళ్ల నిర్మాణాలు, మిషన్ భగీరథ నీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, అంగన్‌వాడీ సెంటర్, బేకరీషాప్, ఆర్వోప్లాంట్స్, తదితర వాటికి టెండర్లు పూర్తి చేసుకుని పనులు ప్రారంభించాలని అన్నారు. డెడ్‌లైన్ పెట్టుకుని పనులన్నీ జనవరి 10 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, సంబంధిత జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

*ముధోల్, ప్రభాతవార్త :*

తానూర్ మండలంలోని కర్భలా గ్రామంలో ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్భలా గ్రామంలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులకు అధికారులు ఘనంగా సన్మానించారు. ముధోల్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వీరన్న రైతులకు పంట, ట్రైకోడెర్మా, పంటలో జరిగే నష్టం గురించి వివరించారు. రైతులు ఆధునిక పద్దతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.కార్తీక్, ఏఈవో పవన్‌కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి గైక్వాడ్ సాయినాథ్, ఫెసిలిటర్ కిరణ్, గ్రామ సర్పంచ్ సంజు పటేల్, ఉప సర్పంచ్ గాడేకర్ సంజు, రైతులు పాల్గొన్నారు.

### బన్నపెల్లిలో

# ప్రజల వద్దకు ఆర్టీసీ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*




నిర్మల్ డిపో ఆధ్వర్యంలో దిలావర్‌పూర్ మండలం బన్నపెల్లిలో ప్రయాణీకులకు శుక్రవారం రోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ సాయన్న మాట్లాడుతూ ఆర్టీసీ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు ఆయన వివరించారు. బన్నపెల్లి గ్రామానికి రోజు 9 ట్రిప్పులు బస్సు నడుస్తుందని, విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు, రాయితీ బస్‌పాసులు, దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన పాస్‌లు అందజేస్తున్నామని, సురక్షితమైన ప్రయాణం ఆర్టీసీ ద్వారానే సాధ్యమవుతుందని, గ్రామ ప్రజలు వీటిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఆర్టీసీని ఆదరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఐ 2 ఆనంద్‌రెడ్డి, సిస్టమ్ ఇంచార్జి టి.వి.రమణ, సర్పంచ్ విక్రమ్, నరేష్, విడిసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



బీజేపీ ప్రభుత్వం తెలంగాణలోని రైతు కల్లాలకు నిర్మాణానికి వినియోగించిన 151 కోట్లను తిరిగి చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్న రైతు వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ తో కలిసి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మహా ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధితో పాటు తొమ్మిది మండలాల కన్వీనర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఆత్మ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, జడ్పీటీసీ, ఎంపీపీలు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళ నాయకులు, పార్టీ ఆయా విభాగాల బాధ్యులు పాల్గొన్నారు.

# రెండవ విడత అక్రిడేషన్‌ల జారీకి చర్యలు తీసుకోండి

**- మంత్రికి విన్నవించిన టీయూడబ్ల్యూజె(ఐజెయు) సభ్యులు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

రెండవ విడత అక్రిడేషన్ల జారీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని శుక్రవారం రోజు టీయూడబ్ల్యూజె(ఐజెయు) సభ్యులు మంత్రి స్వగృహానికి వెళ్లి విన్నవించారు. ఈ సందర్భంగా రెండవ విడత అక్రిడేషన్ల జారీ కొరకు ఇదివరకే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అక్రిడేషన్ కమిటి సమావేశం నిర్వహించి 124 మంది అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయడానికి నిర్ణయించడం జరిగిందని, స్థానిక డిపిఆర్‌వో కేవలం 64 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను జారీ చేసి, మిగతా 60 మంది జర్నలిస్టులకు కార్డులను మంజూరు చేయలేదని టీయూడబ్ల్యూజె(ఐజెయు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీంధర్, వెంకగారి భూమయ్యలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి



చొరవ తీసుకుని అర్హులైన మిగతా 60 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసేలా చూడాలని వారు కోరారు. స్పందించిన మంత్రి అల్లోల జిల్లా కలెక్టర్ సెలవుపై ఉన్నందున వారు రాగానే మిగతా 60 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, గుమ్ముల అశోక్, జిల్లా కోశాధికారి వకులాభరణం ప్రశాంత్, జిల్లా కార్యదర్శి జల్ల మనోజ్, సట్ల హన్మాండ్లు, భోజారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ డి.యోగేష్‌కుమార్, అసోసియేట్ కార్యదర్శి రషీద్ ఆలం, నవీన్, మహేష్ కుఆర్, గాండ్ల రాజశేఖర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే షీటీం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :




మహిళల భద్రత కోసమే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, అహ్తు ఆధ్వర్యంలో షీటీం సేవల వినియోగింపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రయాణికులకు, మాంగల్య షాపింగ్ మాల్‌లో మహిళలకు అవగాహన కల్పించామన్నారు. షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం.9346987215 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్లు రమా, సునిత, అహ్తు సిబ్బంది పాల్గొన్నారు.

## అతిధి అధ్యాపక పోస్టులకు
# ధరఖాస్తుల ఆహ్వానం

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో కళాశాల విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు 2022 - 23 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. నాగేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, బోటనీ, జువాలజీ సబ్జెక్టులను బోధించుటకు గాను అర్హత గల అభ్యర్థులు సంబంధిత పిజీ సబ్జెక్టులలో ఓసి, బిసి అభ్యర్థులు 55 శాతం ఎస్సి, ఎస్టి అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. పిహెచ్‌డి, నెట్, సెట్ అర్హత కలిగి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి కలిగినటువంటి అభ్యర్థులు తమ బయోడేటా విద్యా అర్హతలతో ఈనెల 27న మంగళవారం సాయంత్రం 4.30 నిమిషాల వరకు అకాడమిక్ కో ఆర్డినేటర్ పిడి సుజాతకు తమ ధరఖాస్తులను అందజేయాలని వారు తెలిపారు.

## నిర్మాణ పనులు వేగిరం చేయాలి

### ఐటిడిఏ పీడీఓ వరుణ్‌రెడ్డి

జైనూర్,ప్రభాతవార్త :



మార్లవాయిలో నిర్మిస్తున్న పద్మశ్రీ కనక రాజు ఇంటి నిర్మాణ పనులతో పాటు గుస్సాడి శిక్షణ కేంద్రం, హైమాండ్ డార్ఫ్ దంపతుల నివాస స్థల నిర్మాణ పనులను వేగిరంగా పూర్తి చేయాలని ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మార్లవాయి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. జనవరి 11న డార్ఫ్ దంపతుల వర్ధంతి కార్యక్రమం ఉన్నందున పనులు వేగిరంగా పూర్తిచేయాలన్నారు.. పద్మశ్రీ కనక రాజు ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. డార్ఫ్ దంపతులు నివసించిన గృహపనులను పరిశీలించి ఆశ్రమ పాఠశాలలో నిర్మిస్తున్న వేదిక పనులను సత్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో వెంట పద్మశ్రీ కనక రాజు, సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, ఏఈ ధర్మేందర్, తదితరులు ఉన్నారు.

## వన్యప్రాణులను హతమార్చితే కఠిన చర్యలు

### ... డీఎస్పి కరుణాకర్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

వన్యప్రాణులను హతమార్చడం కోసం వేటగాళ్ళు, రైతులు అక్రమంగా విద్యుత్ తీగలను అమర్చితే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేటగాళ్లు అడవి జంతువులను హతమార్చి వాటి మాసం కొరకు, రైతులు వారి పంట పొలాలను అడవి పందులు, ఇతర జంతువుల నుండి రక్షించుకునేందుకు దొంగతనంగా విద్యుత్ తీగలు అమర్చడం వల్ల అవి ప్రమాదాలకు దారి తీస్తుందని దాని వలన కొన్ని సార్లు విద్యుత్ తీగలు అమర్చిన వారు, ఇతర అమాయక ప్రజలు వాటి బారిన పడి చనిపోయిన ఘటనలు జిల్లాలో జరిగినవి కావున ఎవరైనా అక్రమంగా విద్యుత్ తీగలను అమర్చితే అలాంటి వారిపై ఐపీసీ సెక్షన్ 308, ఇండియన్ ఎలక్ట్రిసిటి యాక్ట్ సెక్షన్ 135 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా వారిపై పీడీయాక్టు నమోదు చేస్తామని అన్నారు. ఎవరు కూడా దొంగతనంగా విద్యుత్ తీగలు అమర్చకూడదని ఆయన తెలిపారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్
వార్త



## శ్రీరామ కథ పారాయణంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్ నందు మార్వాడి సమాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామ కథ పారాయణం ముగింపు రోజున బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రవచనకర్త సుశ్రీ ఆర్తి రంకావత్ గారి ప్రవచనాలు ఆలకించి ఆశీస్సులు పొందారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ వీరభద్ర చారి, ఓబీసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి

ఎలిగేడు, ప్రభాత వార్త:



విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని పెద్దపల్లి జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు విజయ్ కుమార్, ఏఎమ్ఓ జై శ్రీనివాస్, ప్లానింగ్ కో ఆర్డినేటర్లు అన్నారు. శుక్రవారం ఎంపిపి ఎస్ ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ ఎలిగేడు పాఠశాల నిర్వాహణ తీరును పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ అమ్ములు తీరును, రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో బోధన సామర్థ్యాలపై చేపట్టవలసిన విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కవిత, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం జీవన్ రెడ్డి, పిఎస్ హెచ్ఎంలు జ్ఞానేశ్వర్‌తో పాటు సిఆర్‌పి లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ఎలిగేడు, ప్రభాత వార్త:



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్ రావు ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపిపి స్రవంతి మాట్లాడుతూ... ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడిచి ప్రజలు ప్రేమానురాగాలతో జీవించాలని కోరారు. సోదరులు, సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర్ల సింధూజ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మాడకొండల రెడ్డి సర్పంచులు గోపు విజేందర్ రెడ్డి, తంగెళ్ళ స్వప్న కుమార్, స్పెషల్ ఆఫీసర్ తిరుపతి రావు, ఎంపిడివో శ్రీనివాస మూర్తి, పిఆర్‌ఏ ఈ. జగదీశ్వర్, మండల రాజనర్సయ్య, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# గొప్ప మనసున్న మహానుభావుడు సిఎం కేసీఆర్

- చేతగాని దద్దమ్మ ఈటల రాజేందర్
- క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



అన్ని మతాలను సమానంగా చూస్తున్న గొప్ప మనసున్న మహాభావుడు సిఎం కేసీఆర్ అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ సంబరాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం క్రైస్తవ సోదరులకు కానుకల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై కేక్‌కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... అన్ని మతాలకు సమాన ప్రతిపత్తిని కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు బట్టలను పంపిణీ చేస్తూ అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అన్ని మతాల వారి పండుగలకు ప్రాధాన్యతనిస్తూ సోదర భావంతో ఐకమత్యానికి ప్రతీకగా సిఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని అన్నారు. క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం పేద క్రైస్తవులకు బట్టలనుపంపిణీ చేస్తుందన్నారు. 20 ఏళ్ళు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసి ఈ ప్రాంత సమస్యలను పట్టించుకుని దద్దమ్మ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అని విమర్శించారు. దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేసి ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. పోయిన ఎలక్షన్‌లో తప్పు చేశామని మళ్ళీ ఆ తప్పు చేయకుండా ఉండాలని ఆయన కోరారు. మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించగా ఆ ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ 1000 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కసుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, వీణవంక ఎంపిపి ముసిపట్ల



రేణుక తిరుపతి రెడ్డి, ఆర్‌డివో హరిసింగ్, జమ్మికుంట మండల తహశీల్దార్ బండి రాజేశ్వరి, ఇల్లందకుంట తహశీల్దార్ మాధవి, వీణవంక తహశీల్దార్ దండిగ రాజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

**- భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**- బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లాలో స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అనుచరులు, బంధువులు కబ్జాచేసిన డి1 పట్టాలకు సంబంధించిన ఆధారాలతో సహ బిజెపి ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా బీజెపి రాష్ట్ర నాయకులు పెద్దపల్లి ఇంచార్జ్ రావుల రాంనాథ్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఇప్పటి వరకు వందల ఎకరాల డి1 పట్టాలను దొంగ పట్టాలు సృష్టించి అనేకమంది మంత్రి బందువులు కబ్జా చేయడం జరిగిందని, ఈ విషయాన్ని మొన్న జరిగిన నిర్మల్ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఆరోపిస్తే మంత్రి సవాల్ చేసి ఆధారం చూపిస్తే రాజీనామా చేస్తానని ప్రకటించారని తెలిపారు. బిజెపి ప్రెస్‌మీట్ పెట్టి ఆధారాలు సమర్పిస్తే కలెక్టర్ చేత స్టేట్‌మెంట్ ఇచ్చి అటువంటి కబ్జాలు జరుగలేదు, ఏమైనా ఆధారాలు ఉంటే వారిమీద చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కూడా పత్రికలలో చెప్పడం జరిగింది. శుక్రవారం రోజు బహిరంగంగా ఆధారాలతో సహా మంత్రి బంధువులు ఖర్చుచేసినటువంటి వివరాలను సమర్పించడం జరిగిందని, నాలుగైదు రోజుల్లో వారిమీద చర్యలు తీసుకుని కబ్జాకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. కబ్జాదారులపై క్రిమినల్ కేసులు బుక్‌చేసి వారిని అరెస్ట్ చేయాలని బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, సీనియర్ నాయకులు అంజుకుమార్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, బిజెపి జిల్లా కార్యదర్శి గాదె విలాస్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్, దళితమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉంగరాల రాజు, నాయకులు బర్కుంట నరేందర్, శ్రీరామోజు నరేష్, ప్రవీణ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని టీఆర్ఎస్ పార్టి జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప, జడ్పి చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అలవంభిస్తున్న నేపథ్యంలో పార్టీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వసాగుతోందని, రాష్ట్రాల ప్రజలు స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపడంతో కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితమైన చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. సీఎం కేసిఆర్ రైతుల పక్షపాతి అని తెలిపారు. బీజేపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పాగా వేయాలన్న ఉద్దేశంతోనే కుట్రపూరితమైన చర్యలకు పాల్పడుతూ విషం జిమ్ముతుందని విమర్శించారు. అధికార దాహంతో బీజేపి పార్టీ అడ్డదారులు తొక్కుతుందని ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో అడుగడుగునా అడ్డుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని జడ్పిటీసిలు, ఎంపిపిలు, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 25న సీఐటియూ మండల సమావేశం

*బెజ్జూర్,ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు సీఐటియూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 25వ తేదీన సీఐటియు మండల మహాసభలు నిర్వహించనున్నామని కావున ఇట్టి మహాసభలకు మండలంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని సీఐటియూ జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి కోరారు. ఈ కార్యక్రమంలో కారోబారి వసంత్, ఎండి అజీజ్, ఎండి సలీం, నాగేష్, తిరుపతి, పుష్ప, చంద్రక్క, పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కేసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను గర్భిణి స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మల్లికార్జున్ పేర్కొన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని వావుదాం, అడదస్నాపూర్, వెంకటాపూర్ గ్రామాలలో ఎంపిపి పర్యటించి గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తగ్గించటంతో పాటు, పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కిట్‌లో 7 రకాల వస్తువులు ఉంటాయని, దీని విలువ రూ. 2 వేల వరకు ఉంటుందన్నారు. 35 మంది గర్భినీ స్త్రీలకు ఈ కిట్‌లు పంపిణి చేసి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, ఎంపిటిసిలు లింగు మున్నా, సర్పంచ్‌లు బాబురావు, భీమేష్, అప్పపెల్లి సర్పంచ్ బాపురావు, కోట్ల గొల్ల, ఉత్తమ్, షాంలాల్ ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాపీఠానికి లక్షల రూపాయల విరాళం అందజేత

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*



బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత దంపతులు శ్రీ సరస్వతి విద్యాపీఠం మంచిర్యాల విభాగ్ కుమం జిల్లా అధ్యక్షురాలుగా పాఠశాలల యొక్క విస్తరణ వికాసముతో పాటు ఆధుని కరించుటకు నిరంతరం కృషిచేస్తున్న కాగజ్‌నగర్ వాస్తవ్యులు విభాగ్ స్వర్ణోత్సవ నిధికి విరాళంగా సరస్వతి విద్యాపీఠం మంచిర్యాల విభాగ్‌కు రూ. 1లక్షల మంచిర్యాల విభాగ్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీ విష్ణువర్ధన్ రావు, కార్యదర్శి దహగామ్ గోవింద్‌రావు, పూదరి సత్యనారాయణ , విభాగ్ అకాడమిక్ ఇంచార్జి, మంచిర్యాల పాఠశాల ప్రధానాచార్యులు వల్లకట్ల రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్రీనివాస్ అనిత దంపతులు విరాళాన్ని అందజేసి సేవా తత్పరతము గొప్ప తనాన్ని చాటుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా సరస్వతి విద్యాపీఠం ప్రాంత అధ్యక్ష, కార్యదర్శులు సంఘటన మంత్రి డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత దంపతులకు అభినందనలు తెలియజేసినట్లు విభాగ్ కార్యదర్శి గోవింద్‌రావు తెలిపారు.

# మంచిర్యాల వార్త

## పోలీసుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, వృద్ధులకు దుప్పట్లు, బియ్యం పంపిణి

*వాంకిడి,ప్రభాతవార్త :*



పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం జిల్లా పోలీస్ మరియు వసుధ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షలు,వృద్ధులకు దుప్పట్లు, బియ్యం పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ వసుధ స్వచ్ఛంద సంస్థ, జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో 200 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా దుప్పట్లు, బియ్యం పంపిణి చేశారు. సాలెగూడ గ్రామానికి చెందిన ఇంద్రాబాయి, అనే వికలాంగ మహిళలకు వీల్ చైర్‌ను అందించారు. జిల్లాలో వసుధ స్వచ్ఛంద సంస్థ వసుదైక కుటుంబం కోసం కృషిచేస్తుందని ఈ సందర్భంగా ఎస్పి అన్నారు.కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని సూచించారు. యువత చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ప్రజలు ధన,మాన ప్రాణాలను రక్షించడంలో పోలీసులు ముందుంటారని గ్రామ ప్రజలకు తెలిపారు. ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య ఉన్న డయల్ 100కి కాల్ చేసి తెలియజేయాలని, లేదా పోలీసులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అచ్చేశ్వర్‌రావు, వసుధ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఉమా, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, సిర్పూర్(టి) ఎస్ఐ దీకొండ రమేష్, కెరమెరి వెంకటేష్, వైద్య సిబ్బంది సయ్యద్ ఇలియాజ్, బాజీరావు, పోలీసుశాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల చైర్మన్‌ల గౌరవ వేతనం పెంచడం హర్షనీయం

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల చైర్మన్‌ల గౌరవ వేతనం పెంచడం హర్షనీయమని పీఏసీఎస్ చైర్మన్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలిబిన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్‌లకు గౌరవ వేతనం పెంచడం సీఎం కేసిఆర్‌కు దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్, ఐటిశాఖ మంత్రి కేటిఆర్ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్, వాంకిడి జడ్పిటిసి అజయ్, తిర్యాణి, రెబ్బెన జైనూర్, సిర్పూర్ యు, వాంకిడి మండలాల పీఏసీఎస్ చైర్మన్‌లు శ్రీనివాస్, సంజు, అను పటేల్, శివాజి, పెంటు, జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ బలవంతరావు సర్పంచ్‌లు భీమేష్, నాయకులు పాల్గొన్నారు. 29న బహిరంగ సభకు వ్యవసాయ కూలీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దుర్గం పోశలింగం, మండల అధ్యక్షుడు పెంద్రం జంగు, కార్యదర్శి నల్ల అశోక్, దత్తురామ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న సర్కార్

**మొదటిపేజీ తరువాయి...**

శుక్రవారం కరీంనగర్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో బాగంగా ఆయన జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రాంతీయ క్రీడా పాఠశాలలో 7కోట్ల రూపాయల ఖేలో ఇండియా నిధులతో నిర్మించిన, 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం 100 మీటర్ల పరుగుపందెం, షార్ట్ ఫుట్ క్రీడలను ప్రారంభించి, తిలకించారు. తెలంగాణలో నాటి అభివృద్ధికి, నేటి అభివృద్ధికి చాలా తేడా ఉందన్నారు. సమైక్య పాలనలో నిరుద్యోగుల జీవితాలతో చెలగామ మాడరని తెలిపారు. దేశ, విదేశాలకు ధీటుగా పర్యాటక శోభను సంతరించుకునేలా అద్భుతమైన మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కుల వృత్తులను, వ్యవసాయాన్ని అభివృద్ధి పరుస్తూ, రాష్ట్ర ఉద్యోగుకు సైతం ప్రాధాన్యం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా 7800 గ్రామాల్లో క్రీడా మైదానలను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 45 స్టేడియంల నిర్మాణాలను పూర్తిచేసుకోగా, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. కామన్ వెల్త్ గేమ్స్‌లో తెలంగాణ 2వ స్థానంలో నిలిచిందని తెలిపారు. క్రీడలతో పాటు విద్యకు ప్రాధాన్యం ఇచ్చి దేశానికి మేధావులను అందించేలా 1000 గురుకులాలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసుకున్న ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధిలో, యావత్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామని హర్షం వ్యక్తం చేశారు. క్రీడాపాలసీని ప్రవేశపెట్టుకున్నామని, అవసరం ఉన్న చోట ఎయిర్ పోర్ట్‌లను నిర్మించుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి, కరీంనగర్‌లో క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటమాన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణకు అన్ని రంగాల్లో వివక్షకు గురైందన్నారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వయం పాలనలో విద్య, వైద్యంతో పాటు క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్లో ఏర్పాటు చేసిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ తెలంగాణలోనే నాల్గవదని అన్నారు. ఈ సింథటిక్ ట్రాక్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు సిద్ధమయ్యే వారికి ఉపయోగపడుతుందన్నారు. పాత పీజీ కాలేజీలో 12 ఎకరాల స్థలంలో క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, క్రీడలకు కోచ్‌లను నియమించాలని మంత్రి



శ్రీనివాస్‌నీ, ఆయన కోరారు. కరీంనగర్ విద్యా, వైద్యంతోపాటు ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు సింథటిక్ ట్రాకింగ్ సద్వినియోగం చేసుకొని, జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని సూచించారు. రాష్ట్ర ప్రణాలిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ప్రత్యేక అభిమానంతో, కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నాడు కరీంనగర్ ఎంపిగా ఉన్న కేసిఆర్ ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికి, వాటిని గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కరీంనగర్ ఎంపీగా గెలిచిన తాను, సీఎం కేసిఆర్ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా కృషి చేశానని పేర్కొన్నారు. కరీంనగర్ విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం గర్వపడే విధంగా, క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, విమర్శకులే అభినందిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు, క్రీడారంగంలో తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలపాలని అన్నారు. కరీంనగర్‌లో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వారు డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు కరీంనగర్‌లో క్రికెట్ స్టేడియం నిర్మాణాన్ని పూర్తిచేసి, రంజి మ్యాచ్ ఆడే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్, మున్సిపాల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్, జిల్లా టూరిజం అధికారి వెంకటేశ్వర్లు, రాజేశ్వర్ రావు, డిడి స్పోర్ట్స్ ధనలక్ష్మి సుజాత, హరికృష్ణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కీర్తి రాజావీరు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ప్రధాని పివి నరసింహారావుకి ఘన నివాళి






**కరీంనగర్, ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు 18వ వర్ధంతి వేడుకలను, కరీంనగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కరీంనగర్ ఉజ్వల పార్క్‌లోని మాజీ ప్రధాని పివి నరసింహారావు విగ్రహానికి, రాష్ట్ర ఎక్సైజ్, యువజన క్రీడల శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివి నరసింహారావు దేశానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్, మున్సిపాల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జమ్మికుంట మున్సిపాల్ చైర్మన్, జిల్లా టూరిజం అధికారి వెంకటేశ్వర్లు, రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిర్వీర్యం చేయడానికి కేంద్రం పథకం**

**- కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై జగిత్యాలలో టిబిఆర్ఎస్ ధర్నా**





**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరికాదని జగిత్యాల జిల్లా టిబిఆర్ఎస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉపాధి హామీ పనులపై కేంద్ర బిజెపి ప్రభుత్వ దుష్ప్రచారానికి వ్యతిరేకంగా శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కరీంనగర్ జగిత్యాల రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేసి అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, డిసిఎంహెచ్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రారంభించి ప్రజలు దరి చేరడానికి ఎంతోకృషి చేస్తున్నారన్నారు. రైతులు ఎంతో ఉపయోగపడే విధంగా ధాన్యం కొనుగోలు నీటి వసతికి అనేక ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో వైకుంఠదామాలు రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, అంతేకాకుండా రైతు బీమా, రైతుబంధు పథకాలు ప్రవేశపెట్టగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. అలాగే రాష్ట్రంలో వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్నామని షాదిముబారక్, కళ్యాణలక్ష్మి డబ్బులు అందజేయడంలో పాటు కెసిఆర్‌కిట్లు అందజేస్తూ గర్భవతులకు ఇంటి వాహనంలో ఇంటివద్ద దించడం జరుగుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల, వివిధ గ్రామాల నుంచి అనేకమంది బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో సెస్ ఎన్నికల నిర్వహణే మనందరి లక్ష్యం

**- పోలింగ్ జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమలు**

**- సెస్ ఎన్నికల దృష్ట్యా పటిష్ట బందోబస్తు ఏర్పాటు - జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**వేములవాడ, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శనివారం జరిగే సెస్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాల్సిన బాధ్యతపోలీసులపై ఉందని తెలియజేశారు. శనివారం రోజున జరిగే సెస్ ఎన్నికల కోసం బందోబస్తు విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందితో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికల రోజు, ఎన్నికల తర్వాత పోలీసులు నిర్వహించాల్సిన బందోబస్తు విధులపై జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యం ఎన్నికల వేళ రూట్ బందోబస్తు, పోలింగ్ స్టేషన్ బందోబస్తు, పెట్రోలింగ్ పార్టీ పోలీసులు నిర్వహించాల్సిన విధులపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 202 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని 252 పోలింగ్ బూత్‌లలో ఎక్కువ ఓటర్లు మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ బూత్‌ల ఆధారంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ ఎన్నికల బందోబస్తులో 1100 మంది పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొంటారని, 38





రూట్స్‌గా డివైడ్ చేయడం జరిగిందన్నారు. ఈ రూట్ బందోబస్తులో ఒక ఏఎస్ఐ ఇంచార్జి అధికారిగా సిబ్బంది ఉంటారన్నారు. వీరు పోలింగ్ స్టాఫ్, సామాగ్రికి, పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు భద్రంగా చేరవేయడాన్ని చూడాలన్నారు. డ్యూటీ పాస్‌పోర్టు ద్వారా కేటాయించిన విధులను అవగాహన చేసుకొని శనివారం ఉదయం 6 గంటలకు వారికి కేటాయించిన డ్యూటీ ప్రదేశాల్లో చేరుకొని పోలింగ్ విధులు పూర్తయ్యే వరకు వైదొలగరాదన్నారు. స్ట్రైకింగ్ ఫోర్స్‌కు కేటాయించిన ప్రదేశంలో ఉండి వారి పరిధిలోని అనిన బూత్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ ప్రదేశాలపై నిఘా ఉంచాలన్నారు. పోలింగ్ జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. వినియోగదారులు శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకొనే వాతావరణంను కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, స్పెషల్ బ్రాంచి డిఎస్పి రవికుమార్, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.